దూతి, బంగారము, వెండి, బిరియాలు, పేర్లలో ఫార్వర్డ్, షేర్ వ్యాపారము నందు కొద్ది పెట్టుబడితో పెద్దవ్యాపారముతో మంచి లాభములకు యాత్రికులు వారితో సంప్రతించుడు.
రాంనారాయన్ పొద్దార్ & కో.
481, మింటు వీధి, మదరాసు. జి. టి.
(H. O. Ha ram St., Fort, Bombay)
Phone : 4227, Grams ; 'KERPALU'

ఆంధ్రపత్రిక.

ఆయుర్వేద వార్త
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పూర్ణచంద్రోదయం.
తులం 1-కి రు. 20-0-0
(బంగారు భస్మం విడిగా యివ్వబడును.)
వసంతకుసుమాకరం
తులం 1 కి రు. 25/- 300 విధములు
ఆయుర్వేదౌషధములు దొరకును.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 SATURDAY 4th JANUARY 1947 No. 234 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

నవకాళీ గ్రామాలలో మహాత్ముని శాంతియాత్ర ప్రారంభం

కాంగ్రెసు కార్యదర్శులు జగల్ కిశోర్, శంకర్‌రావ్ దేవ్

భారతస్వాతంత్ర్యసిద్ధికి అడ్డుపడగలవారెవ్వరులేరు

ప్రతిగ్రామములోను కాంగ్రెస్ సంఘములనేర్పరుపవలెను

రాష్ట్రీయసంఘములకు కాంగ్రెస్ కార్యదర్శిలేఖ

న్యూఢిల్లీ, జనవరి 2: "సామ్రాజ్యతత్వభూయిష్టమగు ఆంగ్లదేశమునండి స్వతంత్రభారతమునకు అధికార సంక్రమణము సరళముగాను, మరియొక పోరాటము లేకుండానూ జరుగవలెనని కాంగ్రెసు వాంఛించుచున్నది. ఐనను, భారతజాతికి మరియొక పోరాటము తప్పని పరిస్థితి యైనచో కాంగ్రెస్‌వారు గత సమయము పోరాడుటకెట్లు జంకలేదో అట్టులే యిప్పుడుగూడ జంకరు. భారతస్వాతంత్ర్యసిద్ధికి అడ్డుపడగల శక్తి ఈ ప్రపంచములో నేదియు లేదను సంపూర్ణ విశ్వాసము భారతీయులకు కలదు' అని రాష్ట్రీయసంఘముల కార్యదర్శులకు పంపిన ప్రకటనలేఖలో ఏ. ఐ. సి. సి. కార్యదర్శులు శ్రీ శంకర్ రావుదేవు, ఆచార్య జుగల్‌కిశోరు గారలు ఉద్ఘాటించుచున్నారు.

లేఖలో ఈ క్రిందివిషయములు కలవు: "దౌర్జన్య విరహితే సాంఘిక విప్లవమును సాధించు మహత్తర కర్తవ్యమును మీరట్ కాంగ్రెసు మహాసభ దేశముపై బెట్టినది. కాని మనము సాధించవలసిన మహాకార్యము జయప్రదమగుటకు ప్రస్తుత కాంగ్రెసుసంస్థ తగిన ఉపకరణమా? ఇటీవలి సంవత్సరములలో కాంగ్రెసుబలము, పలుకుబడి విశేషముగా వృద్ధియైనప్పటికి, మనసంస్థ కట్టుబాట్లు బలహీనమైనవని మనము గుర్తించక తప్పదు. భారత జనసామాన్యముయొక్క సంకల్పబలము, క్రమశిక్షణాయుతమగు సేవానిరతి కాంగ్రెసులో మూర్తీభవించునట్లు, కాంగ్రెసు ద్వారా వెల్లడిచేయగునట్లు మనము చేయవలెను. కనుక నిర్మాణకార్యక్రమమును సాగించుటకై ప్రతి గ్రామములోను కాంగ్రెస్ కమిటీలను స్థాపించుటకు మనము పూనుకొనెదము గాక! ప్రతి గ్రామములోను గ్రామస్థులకు నచ్చిన మిత్రుడు, మార్గదర్శకుడు అగు కాంగ్రెసు సభ్యుడు అధ్యక్షుడు ఒక్కడుండునట్లు మనము చూచెదము గాక! యు ప్రే

రామసంకీర్తనంచేస్తూ కాలినడకన చాంద్‌పూర్‌లో ప్రవేశం

మార్గమధ్యంలోహిందూ, ముస్లింప్రజలసత్కార సన్నాహం



శ్రీరాంపూర్, జనవరి 2: నవకాళీ జిల్లాల్లో కాలినడకపై మహాత్ముని శాంతియాత్ర ఈరోజు ప్రాతఃకాలాన అతి నిరాడంబరంగా ప్రారంభమైంది. ఇప్పటికి దాదాపు 40 రోజులనుంచీ తమతో కలసి మెలసివుంటూ పాదచారిగా మహాయాత్రను ప్రారంభిస్తున్న గాంధిజీకి శ్రీరాంపూర్ ప్రజలు వినయవినమ్రతలతో తమ శుభాశీర్వాదాలను అందజేశారు. మహాత్ముడు అత్యంతోత్సాహభరితుడై యాత్రకు ఉపక్రమించాడు. శ్రీరాంపూర్‌లో తనకుటీరంనుంచి మహాత్ముడు బయటికి వచ్చేసరికి ఉదయం సరిగా 7-30 గంటలైంది. ఈగ్రామంలో తన ఉనికికి వసతి సౌకర్యం సమకూర్చిన కుటుంబంవారు గాంధిజీ తమతో వెళ్లి వస్తానని చెప్పగానే ఆయన పాదధూళిని శిరస్సున దాల్చారు.

ఒక పొడుగాటి వెదురుకర్రను కుడిచేతవట్టుకొని, ఎడమచేతిని తన అనుచరులలో ఒకరిభుజంపై మోపి, మహాత్ముడు ముందుకు నడవడం ప్రారంభించాడు. గాంధిజీ సంకల్పించిన చరిత్రాత్మకయాత్ర నేడు ఈవిధంగా ప్రారంభమైంది.

శ్రీరాంపూర్‌నుంచి చాంద్‌పూర్‌కు వెళ్లవలెనంటే, నచ్చగా నేత్రపర్వంగా వున్న వరిచేలనుండా, పొక పొడుచక్కల తోటలనుండా పోవలసివున్నది. ఈ చేలలో వరిగారు ఇటీవలనే నాటివున్నదిగాన మొక్కలన్నీ నిక్కపొడుచుకొని వున్నది.

ఈ మహాయాత్రను ఒంటరిగా సాగించడమే తన సంకల్పమనీ, ఇతరులెవరూ తన వెంట రావద్దనీ మహాత్ముడు చెప్పివున్నప్పటికీ, దాదాపు వందమంది గ్రామస్థులు గాంధిజీవెంట బయలుదేరారు. వీరిలో చాలామంది పురుషులు. మహాత్ముడు ముందునడిచి వారితీయడము, దాదాపు ఈ వందమంది ప్రజలూ సన్నని మార్గాన ఆయన వెంట నడవడమూ జరిగింది. అనేకమంది హిందువులు ముస్లిములు గాంధిజీ నడుస్తున్న దారికి రెండువైపులా బారులుతీరి నిలచి వీడ్కోలు చెప్పారు.

పోలీసు సూపర్నెంటు

నవకాళీజిల్లా పోలీసు సూపర్నెంటు అబ్దుల్లాగారు తెల్లవారు జామున 5 గంటలకే శ్రీరాంపూర్‌లో గాంధిజీ కుటీరం వద్దకు వచ్చారు. ఎనిమిది మంది సాయుధపోలీసు భటులను తీసుకొని వీరు గాంధిజీ వెంట చాంద్‌పూర్‌కు బయలు దేరారు.

నడక ప్రారంభించి కొంతదూరం వెళ్లినతర్వాత కొంతమంది ముస్లిములు తన దగ్గరకు రావలెనని అభిలషిస్తున్నారనీ, ఐతే, పోలీసు అధికారి, సాయుధభటులు వున్నకారణంచేత రావడానికి భయపడుతున్నారనీ మహాత్మునికి ఒకరు తెలియజేశారు. వెంటనే ఒక చిన్నమందహాసం చేసి మహాత్ముడు ఆవిషయం పోలీసు సూపర్నెంటుకు వినపడేటట్లు చేశాడు. పోలీసు సూపర్నెంటు అబ్దుల్లాగారు అం

(2 వ పే చూడుడు)

"ఏమిజరిగినా అమాత్యత్రయ ప్రకటనకే బద్ధులమై ఉంటాము"

కె. ఎం. మున్షీగారి ప్రసంగం

బొంబాయి, జనవరి 2: "ఏమిజరిగినప్పటికిన్నీ, మేము అమాత్యత్రయ పథకానికే అంటిపెట్టుకొని ఉంటాము; ఈపథకాన్ని భారత జాతికీ బ్రిటిషుప్రభుత్వానికీ జరిగినటువంటి ఒకానొక విధమైన సంధిగా నేను పరిగణిస్తున్నాను. అనేక విధాల నష్టం కలగుతుందని తెలిసినప్పటికీ, మనం అమాత్యత్రయ పథకానికి అంగీకరించాము. శేషాధికారాలు రాష్ట్రాలకు సంక్రమించడానికిన్నీ, కేంద్రానికున్న అధికారాలను కొంతవరకు సంకుచితం చేయడానికిన్నీ ఒప్పుకున్నాము." అని నేటి సాయంత్రం జరిగిన అభ్యుదయవర్గ సమావేశంలో కె. ఎమ. మున్షీగారు ఉపన్యసిస్తూ చెప్పారు.

రాజ్యాంగపరిషత్తు సర్వ స్వతంత్రమైనటువంటి పరిషత్తు అనే విషయాన్ని వివరిస్తూ, మున్షీగారిలా అన్నారు:-

అమాత్యత్రయ పథకం పర్యవసానంగా ప్రజాపరిషత్తు జన్మించింది. కాంగ్రెసు రాజీ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కొన్ని మరతులకూ కొన్ని పరిమితులకు లోబడి పనిచేయడానికి స్వేచ్ఛా పూర్వకంగా అంగీకరించింది; అంతేగాని ఈ మరతులు బైటివారు బలాత్కారంగా విధించినవి కావు. కాలిన్సు లాయిడ్ జార్జి చేసుకున్న సంధి మరతులకు లోబడి పూర్వం బ్రిటిషు ప్రజాపరిషత్తు ఏ విధంగా పని చేసిందో, భారత రాజ్యాంగ పరిషత్తు ఇప్పుడు అవిధంగానే పనిచేస్తున్నది."

డిసెంబర్ 6 వ తేదీ ప్రకటన గురించి ప్రస్తావిస్తూ, ఈ ప్రకటన కొత్త ప్రతిబంధకాలను కల్పించిందనీ, అనవసరంగా మధ్య మధ్య జోక్యం కల్పించుకుంటూ వివిధ వర్గాలకూ వైమనస్యం కలిగించే అలవాటు బ్రిటిషు ప్రభుత్వము ఇంకా మార్చుకోలేదనీ అన్నాడు.

"అస్సాం రాష్ట్రాన్నిగాని పరిహార్దు రాష్ట్రాన్నిగాని బలాత్కారంగా కూటాలలో చేర్చడానికి వీలులేదు; యావద్భారత దేశమూ ఈ రాష్ట్రాలకు వత్తాసిస్తున్నది. వర్గీకరణ నిజంగా ఆచరణలోకి రావాలంటే, లీగు ఈ రెండు రాష్ట్రాల ప్రజలకూ ఉన్న అనుమానాలను భయాలను నివృత్తి జేయడమే కాకుండా పంజాబులో ఉన్న హిందువులకూ సిక్కులకూ గూడా తమమీద నమ్మకంకలిగేటట్లుచేసుకోవాలి.

కూటంలో ఉన్న రాష్ట్రములయొక్క స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఏవిధమైనటువంటి హాని కలిగించినప్పటికిన్నీ, లేదా కూటంలోంచి రాష్ట్రం బైటపడడానికి వీలులేకుండా రాష్ట్రరాజ్యాంగంలోగాని కూట రాజ్యాంగంలోగాని ఎటువంటి మరతునియమములను విధించినప్పటికిన్నీ, రాజ్యాంగ పరిషత్తు సదరు రాజ్యాంగాన్ని ఆమోదించదు; దీనినిప్రాతిపదికగా చేసుకొని, బ్రిటిషు ప్రభుత్వంతో పరిషత్తు సంధిపత్రం వ్రాసుకోడానికి, నిరాకరించవచ్చును."

భారతనాయకులతో ఆంగ్‌సాన్ సంప్రతింపులు

బర్మావిషయమై బ్రిటిష్‌ప్రకటనవాస్తవం తెలుసుకొన లండన్ ప్రయాణం

ఢిల్లీ, జనవరి 2: బర్మాప్రభుత్వతాత్కాలిక ప్రభుత్వవర్గ నాయకులను యూ. ఆంగ్ సాన్‌గారు విమానం మీద నేటి సాయంకాలము ఢిల్లీకి విచ్చేసిరి.

ఢిల్లీ విమానాశ్రయమందు పండిట్ జవహరిలాలు నెహ్రూగారును, విదేశాంగ వ్యవహారశాఖాధికారులును సామ్రాజ్య దేశాల వ్యవహార సంబంధ శాఖాధికారులును, బర్మా పౌరులును సమావేశమై ఆంగ్ సాన్‌గారికి స్వాగత మిచ్చి".

"బర్మాకు బర్మీయులే యజమానులు." అనే అర్థముగల నినాదము చేయుచు బర్మీయులు ఆయనకు స్వాగత మొసంగిరి.

ఆంగ్ సాన్‌గారి వెంట ఆయన ప్రయివేటు కార్యదర్శియైన బాటూన్ ట్లూగారు విచ్చేసిరి. ఆయన పార్లమెంటరీ కార్యదర్శియైన యూ- ఆంగ్ తౌన్ గారు కూడా కలరు. వీరందరును ఆదివారంవరకు ఢిల్లీలో పండిట్ జవహరిలాలు నెహ్రూగారికి అతిథులైయుందురు. రేపురాత్రి నెహ్రూగారు వీరికి అధికార లాంఛనంగా విందుచేసెదరు.

ఆసియాఖండ రాజ్యాల సమాశ్రయ మహాసభవారు ఆంగ్ సాన్‌గారి గౌరవార్థంగా వారికి అల్పాహార విందు చేసెదరు. వైస్రాయితో శనివారం నాడు మధ్యాహ్నమున్నూ లియాకతాలీఖానుగారితో ఆ నాటి రాత్రియున్నూ విందారగించెదరు. వీరు ఢిల్లీలో మకాము చేసియున్న యీ రెండు మూడు దినములలో తాత్కాలిక ప్రభుత్వములోని యితర సభ్యులనుకూడా కలిసికొని మాట్లాడెదరు. ఇండియా సర్వసేనానియగు అకిన్లెక్కగారినికూడా కలిసికొంటారు.

ఆంగ్‌సాన్‌గారి ప్రకటన

కలకత్తా విమానాశ్రయములో దిగినప్పుడు ఆంగ్ సాన్‌గారు పత్రికా ప్రతినిధులతో యిలా అన్నారు. బ్రిటిషువారికి మా కోరికలను రెండు మాసాల క్రిందట నివేదించి యున్నాము. ఇప్పుడు బ్రిటిషువారు తమ సంకల్పమును మాకు తెలియజేయవలసియున్నది. బర్మాకు స్వాతంత్ర్యము నొసంగు విషయములో బ్రిటిష్‌వారి సంకల్పము లెంతవరకు నిజమైనవో తెలిసికొనుటకై నేను బ్రిటిషువారి ఆహ్వానము ననుసరించి లండనుకుపోవుచున్నాను.

ఆంగ్ సాన్‌గారు యువకులు 32 సం॥ వయస్సు ఉంటుంది. వీరు బర్మానుంచి బయలుదేరునప్పుడు "అంత్యపోరాటమునకు బర్మా ప్రజలు సిద్ధముగా నుండవలెనని హెచ్చరించి బయలుదేరిరి. బర్మాకు స్వాతంత్ర్యం జనవరి 31 తేదీ నాటికి యివ్వబడవలెనని మరొక్క సారి తమ కోరికను నొక్కివక్కాణించిరి.

బర్మాయొక్క భవిష్యద్రాజ్యాంగ విధానమును తయారుచేయుటకు బర్మారాజ్యాంగ పరిషత్తు సమావేశము కావలెను. ఈ రాజ్యాంగ పరిషత్సభ్యులను యిప్పుడు బర్మాప్రజలు ఎన్నుకోవలెను. బర్మాదేశంయావత్తూ సంపూర్ణ స్వతంత్ర రాజ్యముగా నుండవలెను. పాన్ సంస్థానములున్నూ చిన్‌కొండల ప్రాంతమున్నూ కూడా స్వతంత్రబర్మా రాజ్యములోనే స్వాతంత్ర్యమును పొందవలెను. ఇవి ఆంగ్ సాన్‌గారి కోరికలు.

రామఘర్ కాంగ్రెసు ఇతివరలో ఒకసారి ఆంగ్ సాన్‌గారు ఇండియాకు విచ్చేసియుండిరి.

సోమవారం వరకు వీరు నెహ్రూగారికి అతిథులుగా ఉండి ఆదాడు విమానం మీద కరాచీకి వెళ్లెదరు. అచట ముస్లింలీగు ప్రెసిడెంటైన జిన్నాగారిని మరునాడు కలిసికొనెదరు.

'ఇండోచైనా సమస్యాపరిష్కారానికి ఫ్రెంచిప్రభుత్వం సిద్ధంగా ఉన్నది'

వలసశాఖామంత్రి మౌటట్ ప్రకటన

ప్యారిస్, జనవరి 2: శతఘ్ని, మోర్టారు దళాలసహాయంతో బ్రహ్మాండంగా కాల్పులుసాగిస్తూ, కడచిన 24 గంటలపాటుసహా వీట్‌నాం సైన్యాలు టాంకింగ్ రాష్ట్రంలో నామ్‌డిన్హ్ నగరంపై తీవ్రంగా దాడిచేశాయని, టాంకింగ్ రాష్ట్రంలోని పెద్ద నగరాలు మూడింటిలో యిక ఒకటని హానోయ్‌నుంచి వెలువడిన ఫ్రెంచి సైనిక కార్యాలయప్రకటన తెలుపుతోంది.

వీట్‌నామ్ సైన్యాలు యీ సంఘర్షణలో తీవ్రంగా నష్టపడ్డాయని బాక్, నిన్హ్, హైఫాంగ్ ప్రాంతాలలోలోపలికి జొచ్చుకొని రావడానికి వీట్‌నామీసు చేసిన దాడులన్నింటినీ ఫ్రెంచిసైన్యాలు తిరుగగొట్టాయని యీ ప్రకటనలో ఉంది. వీట్‌నామీస్ ఫిరంగి కాల్పులు తప్ప గతరాత్రి హానోయ్ నగర ప్రాంతంలో మరేవిధమైన సంఘర్షణలేదు. ఇక్కడకు వచ్చిన తాజా వార్తలను బట్టి, హానోయ్, హైఫాంగ్ పట్టణ ప్రాంతాలపై వీట్‌నామ్ సైన్యాలు గతరాత్రి పెక్కుసార్లు దాడి చేశాయని, యీ దాడులన్నిటినీ, ఫ్రెంచి సైన్యాలు తరిమివేశాయని తెలుస్తోంది.

"ప్రభుత్వం తరపున ఇండోచైనా పరి

(2 వ పేజీ చూడుడు)

బెంగాల్‌ప్రధానితో జిన్నాగారి సంప్రతింపులు

కలకత్తా, జనవరి 2: అత్యవసరంగా మాట్లాడవలసిన విషయం ఉన్నదనీ, తక్షణం కరాచీ రావలసిందనీ జిన్నాగారు బెంగాల్‌ప్రధాని సురవర్దీగారికి కబురుపెట్టారు. సురవర్దీగారు రేపుఉదయం విమానంలో కరాచీ వెళ్తున్నారు.

Announcement
రోజుకు 150 టన్నుల అమ్మోనియా సల్ఫేట్ (Sulphate of Ammonia) తయారుచేయుటకు ఉద్దేశింపబడిన మా ఫ్యాక్టరీ, పూర్తికావచ్చినదని తెలుపుటకు సంతసించుచున్నాము. ఫ్యాక్టరీ, తిరువాన్కూరు సంస్థానములో ఆల్వాయిదగ్గ నెలకొల్పబడినది. కొచ్చిన్ హార్బరుకు 10 మైళ్లలో పెరియార్ నదివద్దున వుండుటవల్ల, ఫ్యాక్టరీనుండి పరాపరి రోడుమీద గాని, రైలుమీద గాని, నీళ్లమీద గాని, సులువు రవాణా చేయుటకు మంచి సౌకర్యము గానున్నది.
మా ప్లాంటులో ముఖ్యముగా పుష్కత్తి కొబడు అమ్మోనియా సల్ఫేట్, వ్యవసాయదారులకు యెరువుగా అమ్మబడును.
అమ్మోనియా సల్ఫేట్ మాత్రమే కాకుండ, ఈ ప్లాంటు అదనముగా రోజుకు 17 టన్నుల సల్ఫరిక్ ఆసిడున్ను, కాల్షియం కార్బొనేట్, సిమెంట్, నాణ్యమైన జిప్సం, కార్బన్-డై-ఆక్సైడ్ గ్యాస్, కొయ్యతారు, తారు-వడపోత ప్రాడక్టులు మొదలైన పెక్కు ఉపద్రవ్యములు తయారుచేయును.
మా కంట్రాక్టరులు, ఇంటర్ కాంటినెంట్ కార్పొరేషన్, న్యూయార్క్, వారు తెలుపునది ఏమనగా, ప్లాంటుస్థాపన రెండు నెలలలో పూర్తి అవునియు, మార్చినెల, 1947 సంవత్సరం మా ప్రాడక్ట్ జలువడుననియు తెలియనచ్చుచున్నది.
1947 ఫిబ్రవరియందు డెలివరీ చేయునట్లు, మొత్తముప్రమాణములో సల్ఫరిక్ ఆసిడ్ సప్లయికి ఆర్డర్లుయిప్పటినుండి తీసికొనబడును.
ఎంక్వయరీలు అన్నియు దిగువ అడ్రసుకు వ్రాయవలెను.
ఆలయిడ్ యిండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్.,
120, ఆర్మీనియన్ వీధి, జి. టి. మదరాసు.

THE
FERTILISERS AND CHEMICALS, TRAVANCORE LTD.
(INCORPORATED IN TRAVANCORE STATE THE LIABILITY OF MEMBERS IS LIMITED)
FACTORY: ALWAYE • • • REGD. OFFICE: TRIVANDRUM
మేనేజింగు ఏజంట్లు:
శేషగిరి బ్రదర్సు లిమిటెడ్., మదరాసు.

రాజ్యాంగపరిషత్తు విషయమై లీగ్‌ప్రముఖులతో జిన్నాగారిచర్చలు

కరాచీ, జనవరి 2: సంయుక్త రాష్ట్రాల శాసనసభ లీగుపార్టీ నాయకుడు చౌదరి ఖాలీక్ జ్జమాన్‌గారు ఇక్కడ జిన్నాగారితో దీర్ఘ సంభాషణలు జరుపుతూ ఉన్నారు. వీరు సంయుక్త రాష్ట్రములలో సంకీర్ణ మంత్రివర్గ నిర్మాణం, ఎసెంబ్లీ సభలో లీగ్ సభ్యులం పార్లమెంటరీ పనిగురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

బ్రిటిషు ప్రభుత్వ డిసెంబరు 6 వ తేదీ ప్రకటన లీగ్‌వారికి ఎంత అనుకూలమో కాంగ్రెస్‌వారికీ అంత అనుకూలంగానే ఉందని లీగ్ నిర్దాక్షిణ్య అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. బి. సి. సెక్షనులు తయారుచేసే రాజ్యాంగాన్ని అంగీకరించ పోవచ్చుగాని ఎ. సెక్షను వారు తయారు చేసే రాజ్యాంగాన్ని బ్రిటిష్ ప్రభుత్వంవారు శాసన లేరనీ కనుక ఏసెక్షను సమావేశంలో పాల్గొని రాజ్యాంగంలో తగిన రక్షణల సాధించడానికి లీగ్‌వారు హాజరు కావాలనీ, అల్పసంఖ్యాక రాష్ట్రాల్లో ఉన్న ముస్లిం నాయకులు అభిప్రాయపడుతూ ఉన్నారు.

ఈ విషయమై జిన్నాగారు ఒక నిర్ధారణకు రాలేదనీ, ముస్లింలీగ్ కార్యకారిణీసంఘం సమావేశమైనప్పుడు ఈవిషయంకూడా చర్చకు వస్తుందని తెలుస్తున్నది

వైకుంఠ ఏకాదశి పుణ్యఘడియల్లో తిరుపతికొండకు హరిజనులయాత్ర

తిరుపతి, జనవరి 3: నేడు వైకుంఠ ఏకాదశీ పావన ఘడియలలో, తిరుపతిచరిత్రలోనూ, హరిజనోద్యమ చరిత్రలోనూ, స్వర్ణాక్షర లిఖితమైన సరికొత్త అధ్యాయం ఆరంభమయింది. ఆచార్య భన్సాలే, బయ్యా సూర్యనారాయణమూర్తి, శ్రీమతి అన్నపూర్ణాదేవి వేలకొలదీ హరిజనులను వెంటనిడుకొని, కలకాలం నుంచీ వారు కాలుపెట్టడానికి వీలులేకుండావున్న, తిరుపతి కొండలపైకి యాత్ర బయలుదేరారు.

కాంగ్రెస్ సేవకుడు ఎం. కృష్ణమాచార్యులుగారు, భగవన్నామ సంకీర్తనంతో యాత్ర సాగించిన హరిజనులకు పుర్లోగామి ఐనారు. ఊరేగింపు తిరుపతి వీధులనుండా తిరుపతి పాదాక్రాంతమార్గానికు చేరేసరికి దేవస్థానం కమీషనర్ ఎ. జయరామనాయుడు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఎస్ వెంకటేశ్వర్లు, పోలీసు సూపరింటెండెంటు రామస్వామినాయుడు, సి. అన్నారావుగార్లున్నూ ఇతర అధికారులున్నూ హరిజనులకు స్వాగతమిచ్చారు

రంగనాథస్వామి ఆలయప్రవేశం

నెల్లూరు, జనవరి 3: వైకుంఠ ఏకాదశి పర్వసమయంలో నెల్లూరు రంగనాథస్వామి ఆలయంలో హరిజనులకు ప్రవేశమిచ్చినట్లైనది. కోటిరెడ్డిగారి నాయకత్వాన హరిజనులు ఆలయప్రవేశం జరిపారు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ పౌష శు॥ ద్వాదశి
1947 సం॥ జనవరి 4 శనివారము

శ॥ ద్వాదశి రా 9.1 కృ ప 1-59 వర్జ్యం తె 4-17 ల 5-43 క

శుక్ర త్రయోదశి జనవరి 5 ఆదివారం
ఆ॥ త్రయో॥ సా 5-38 రో క 11-27 వర్జ్యం సా 4-22 ల 5-47 క

ఆంధ్రపత్రిక
వ్యయ సం॥ పౌష శు॥ ద్వాదశి
శనివారము

ఫ్రెంచి సామ్రాజ్యం

సామ్రాజ్యశకము సమాప్తము కావచ్చినది. అవసాన దశలో సామ్రాజ్యదేశములు యథాస్థానమును రక్షించుకొనుటకు ఆఖరు ప్రయత్నము చేయుట సహజము. ఆ ప్రయత్నము విఫలమగుటకూడ సహజమే. ప్రాచ్య దేశములు పాలించుచున్న పాశ్చాత్యసామ్రాజ్య దేశములు బ్రిటన్, హాలెండ్, ఫ్రాన్సు, బెల్జియం మొదలైనవన్నియు దాదాపు ఒకే విధానమును అనుసరించుచు వచ్చినవి. 1945 వరకు దాదాపు సామ్రాజ్య దేశము లన్నింటియందు ఒకేవిధమగు ప్రభుత్వముండుట, ఆ ప్రభుత్వము లన్నియు సామ్రాజ్య రక్షకు సరయుక్తకృషి జరుపుట తటస్థించెను. 1945 లో బ్రిటన్‌లో కార్మికప్రభుత్వ మేర్పడుటయు, బ్రిటిషుసామ్రాజ్య ప్రాంతములందు జాతీయశక్తులు విజృంభించుటయు జరిగినది. వెనుకటి విధానమును మార్పు చేసుకొనవలసిన యవసరమును బ్రిటిషుప్రభుత్వము గుర్తించెను. ఆ ప్రకారము భారత, బర్మాదేశములందును, మలయాలోను కొంతవరకు అభ్యుదయకరమైన విధానమును అనుసరించెను.

డచ్‌వారు బ్రిటిషువారిని అనుసరింపక తప్పని సరియైనది. ఈస్టు ఇండీసు దీవులను తిరిగి ఆక్రమించుటకు, తమ యాధిపత్యమును పునః స్థాపించుకొనుటకు హాలెండుకు తగిన ఆర్థిక సంపత్తిగాని, సైనికబలముగాని లేకుండెను. సంవత్సరముగ బ్రిటిషుసైనిక సహాయముతో ఈస్టుఇండీసు దీవులలో తిరిగి తమ సామ్రాజ్యమును స్థాపించుకొనుటకు చేసినకృషి ఫలింపలేదు. తుదకు ఇండొనేషియాతో రాజీ చేసుకొనవలసివచ్చెను.

ఫ్రాన్సుమాత్రము తనసామ్రాజ్యమును వదులుకొన ఇంకను సిద్ధము కాలేదు. డిగాల్ స్థానే సోషలిస్టు నాయకుడు బ్లూమ్ ఫ్రెంచి ప్రభుత్వ అధిపతియైనను ఫ్రాన్సు వలసవిభాగమునం దెట్టిమార్పు వచ్చియుండలేదు. ఇండో-చైనా పరిస్థితులు నానాటికి విషమించుచున్నవి. ఇండొనేషి యా వలె నిత్యసంఘర్షణలకు రంగమైనది. జాతీయశక్తులు నణచివేయుటకు అదనపుసేనలను ఫ్రెంచిప్రభుత్వము పంపుచున్నది. ఫ్రెంచి ఇండోచైనా సంఘర్షణలు ఇంతలో ముగియవని ప్రధాని బ్లూమ్ డిసెంబరు 23 వ తేదీన ఫ్రెంచి జాతీయ సభలో ప్రకటించియుండెను. దేశమున శాంతి ఏర్పడువరకు రాజీ సంప్రతింపులు నాగుపడు వీలుగాదని తెలిపెను.

నేటి ఇండో చైనా పరిస్థితికి మిత్రరాజ్యములు కూడ కొంత బాధ్యతవహింపవలసి యున్నది. 1945 వ సంవత్సరములో జపాను లొంగిపోయిన వెంటనే ఇండో-చైనా పునరాక్రమణ: అచటి జపాన్ సైనికుల నిరాయుధమొనర్చుట మున్నగు పనులను బ్రిటిష్, చైనా సేనలకు వప్పగించిరి. కాని జనరల్ డిగాల్, ప్రెసిడెంటు ట్రూమన్‌తోనూ, బ్రిటిష్ వారితోను సమాధానపడి బ్రిటిష్ సేనల వెంట ఫ్రెంచిసేనలనుకూడ ఇండో - చైనాకు పంపెను.



ఫ్రెంచి సామ్రాజ్యమును తిరిగి నెలకొల్పదలచు 1945 వ సంవత్సరం ఆగస్టులో బ్రిటిష్ రాజు డిగాల్‌కు హామీ కూడ ఇచ్చియుండెను. దూర ప్రాచ్యమున కలిగినమార్పుల సూచించుచు ఆ సందర్భమున టైమ్స్ పత్రిక ఫ్రెంచివారికి ఇండో - చైనాలో ప్రజ్వరిల్లిన జాతీయ శక్తుల అలక్ష్యము చేయవద్దని, అందువల్ల మున్ముందు ప్రమాదము లేర్పడగలవని హెచ్చరించి యుండెను. గాని ఫ్రెంచివారు నూతనపరిణామమును గుర్తింపలేకపోయిరి.

బ్రిటిషు సేనలు ఇండో చైనా పునరాక్రమణకు ఫ్రెంచి సేనలకు ఎక్కువగ తోడ్పడెను. చైనా సైనికులు మిత్రరాజ్య ఆదేశముల ననుసరించి కేవలము శత్రు సైనికుల నిరాయుధ మొనర్చుటయందే నిమగ్నమై ఇండోచైనా వ్యవహారములలో జోక్యము కలిగించుకొనకుండెను. ఆ కారణముగ దక్షిణభాగమందు వీట్‌నామ్ పక్షము తనశక్తిని ఆప్రాంతములకేంద్రీకరించి స్వతంత్రప్రభుత్వ మును నెలకొల్పుకొనెను. 1946 మార్చి 6 వ తేదీన ఫ్రెంచి ప్రభుత్వము వీట్‌నామ్ రిపబ్లికు ప్రభుత్వమును గుర్తించుచు ఒక ఒడంబడిక చేసుకొనెను. ఫ్రెంచి సమితిలో ఇండోచైనా రిపబ్లిక్‌కు అధినివేశ ప్రతిపత్తిచ్చుటకు ఫ్రాన్సు అంగీకరించెను. వీట్‌నామ్ ప్రభుత్వము పూర్వము అయిదు సంవత్సరములలో సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెననియు, ఇండో-చైనాలోని ఫ్రెంచిసేనలు యావత్తు వెళ్లిపోవలెననియు కోరిరి.

అనంతరము 1946 మే లో వీట్‌నామ్ అధ్యక్షుడు ఫ్రాన్సు వెళ్లి సెప్టెంబరు వరకు సంప్రతింపులు సాగించిరి. ఒక సమాధానము కుదిరెను. అసలు లేని దానికంటె ఏదో ఒక సమాధానము మేలుగదా యని వీట్‌నామ్ ప్రతినిధి ప్రకటించి యుండెను. కాని ఇందువల్ల పరిస్థితులు ఏ మీమాత్రము చెందలేదు.

ఫ్రాన్సు, హాలెండ్ సామ్రాజ్యములు బ్రిటిషు సామ్రాజ్య పద్ధతిన కామన్వెల్తుల నేర్పాటు చేసుకొన సంకల్పించినవి. ఇండోనీషియా విషయమున డచ్‌వారు తయారుచేసిన పథకము, 'ఫ్రెంచి యూనియన్' అని డిగాల్ ప్రభృతులు తయారుచేసిన పథకము బ్రిటిషు కామన్వెల్తును అనుసరించియే యున్నది. ఫ్రెంచి సామ్రాజ్యవాదులు డచ్ సామ్రాజ్యవాదులు కూడ ప్రధాన విషయమును గుర్తించలేదు. బ్రిటిష్ కామన్వెల్తు దేశములసంస్కృతి, చరిత్ర, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలలో భిన్నత్వముకంటె ఏకత్వమే ఎక్కువగనున్నది. భారతదేశము, బర్మా, సింహళములు స్వాతంత్ర్యమును పొందిన బ్రిటిషు కామన్వెల్తునందుండు నను నమ్మకము లేదు. కెనడా, న్యూజిలాండు, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలు బ్రిటిషు కామన్వెల్తులో ఉన్నట్లుగ ఇండో చైనా, ఆల్జీరియాలు ఫ్రెంచియూనియనులో నుండజాలవు. బ్రిటిషు కామన్వెల్తు కూడ ఎంతకాలము కట్టుదిట్టముగ నుండగలదో చెప్పవీలు గాదు. 1942 వ సంవత్సరములో సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ ఆస్ట్రేలియా విషయమై మాట్లాడుచు ఆ దేశము బ్రిటనువైపు కంటె అమెరికావైపు ఎక్కువ మొగ్గుచున్నదని కెనడాకూడ అదేస్థితిలో నున్నది.

వర్తమానపరిస్థితులకు బ్రిటిషు కామన్వెల్తుకూడ తగియుండలేదు. కనుక ఫ్రెంచివారు తలపెట్టిన ఫ్రెంచి యూనియను సంభవము కాదు. సమాధానపద్ధతిని ఆర్థిక వాణిజ్య ప్రయోజనముల పొందవలెనేగాని, రాజకీయాధికారము ద్వారా వీటిని సాధించుట ఇక మీదట సాధ్యముగాదు.

ఫ్రెంచి వలస శాఖామంత్రి ఫ్రెంచి ఇండోచైనాపై అధికారము వదులుకొనుటకు ఫ్రాన్సు సిద్ధముగ నున్నదని ప్రకటించెను. దురాక్రమణ జరిపి దేశములపై యాధిపత్యము నెలకొల్పుకొనుట, బలమునుపయోగించిఆయాధిపత్యమును నిలుపుకొనుట ప్రాచీనపద్ధతి యని, అది ఇకమీదట ఆచరణ సాధ్యము కాదని ప్రధాని బ్లూమ్ కూడ ప్రకటించియుండెను ప్రస్తుత సంఘర్షణ ఆగి శాంతి ఏర్పడగనే ఫ్రాన్స్ లక్ష్యమైన టి స్వతంత్ర వీట్‌నామ్ రిపబ్లిక్ స్థాపనకు కృషిచేయుదుమనికూడ ప్రకటించిరి. ఈ ప్రకటనలకు, నేడు ఇండోచైనాలో వారు అనుసరించుచున్న విధానమునకు పొలికే లేకుండెను.

అసలు ఇండో-చైనా సమస్య యావత్తు కొచిన్ చైనాపై ఆధారపడియున్నది. ఇండోచైనాలోని అయిదు రాష్ట్రములలో కొచిన్ చైనా ఒక్కటే ఫ్రెంచి వలసగనున్నది. మిగత కంబోడియా, లాస్, టాన్కిన్, అన్నాం రాష్ట్రాలు ఫ్రాన్స్ రక్షిత రాజ్యములుగ నున్నవి. వీట్‌నామ్ ప్రభుత్వమువారు అయిదు రాష్ట్రములను ఇండో-చైనాగా గుర్తించి ఏకప్రభుత్వమును ఏర్పాటు చేయవలసిందని కోరుచున్నారు. అందుకు ఫ్రెంచివారు సమ్మతించుటలేదు. ఇండో-చైనా అంతటిలో సారవంతమైన, రాష్ట్రము కొచ్చిన్ చైనా. ఫ్రెంచిపరిశ్రమల కవసరమగు ముడిపదార్థములనేకము లీరాష్ట్రమున లభించును. అందువల్ల ఫ్రెంచివారు ఈరాష్ట్రమును వదులుకొన లేకుండిరి. మిగత నాలుగు రాష్ట్రములు స్వతంత్రమైన తరువాత కొచిన్ చైనా ఒక్కటి ఫ్రాన్స్ వలసగ నుండజాలదు.

అటు ఆల్జీరియా కోసును, ఇటు ఇండో చైనాలోనూ తన సామ్రాజ్యమును నిలుపుకొనగల సైనిక బలము ఫ్రాన్సుకు లేదు. తన అతిగ్రరాజ్యస్థాయికి భంగము కలుగునేమో యను భయమువలన ఈ సామ్రాజ్య ప్రాంతముల నిలుపుకొన ఎంతప్రయత్నము చేసినను ఆ ప్రయత్నము ఫలప్రదము కాదు. ఆ విషయమును గుర్తించి ప్రధాని బ్లూమ్ ప్రకటించినట్లు "వలసప్రజలు తమ్ముతాము పరిపాలించుకునే స్థితిని పొందకలిగిన నాడే వలస పొందియుండుట సమర్థనీయమగును, ప్రజలట్టి శక్తి పొందినప్పుడే వలస పద్ధతిని అంత మొందించుటే మేలు."

గాంధిజీ శాంతియాత్ర

(1 వ పేజి తరువాయి)

తబ పోలీసుభటులు చుండుపడసాగిపోవలసిందేనాని, గాంధిజీవద్దనే ఆయనజెప్పకనే నడవకూడదని అజ్ఞాపించాడు.

శ్రీ రాంపూర్ గ్రామం చిరకవున్న అశపటల్ చక్రవర్తిగారిఇంటివద్ద గాంధిజీ కొంతసేపు ఆగాడు. అనుపటల్ చక్రవర్తిగారిని ప్రభుత్వం ఇదివరలో డిటెన్యూగా బంధించి వున్నది. వీరి ఇల్లు శ్రీ రాంపూర్ దక్షిణపు పోలిమేరలో వున్నది. వీరి ఇంట నుపోత్సుకు ఐదు నిముషాలసేపు వున్నాడు. చక్రవర్తిగారు ఇచ్చిన ఒక గ్లాసెడు నారింజ పండ్ల రసాన్ని గాంధిజీ పుచ్చుకున్నాడు. చక్రవర్తిగారి ఇంటికి పక్కనే నివసిస్తున్న ఒక ముస్లిము కూడా మహాత్మునికి కొన్ని పండ్లు బహూకరించాడు.

శ్రీరాంపూరులో గాంధిజీ నడుస్తున్న వీధికి రెండు వైపులా ముస్లిం స్త్రీలు, పురుషులు, అనేక మంది హిందువులు బారులు తీరి నిలుచున్నారు.

చుడిర్గాన్ అనే చోటకూడా గాంధిజీ కొంచంసేపు ఆగాడు. ఇది ముస్లిములు విస్తారంగా వున్నచోటు. మహాత్ముని సన్మానించడానికి మ్యాల్వీఫజ్లుల్ హక్ ఒక ముస్లిం ప్రముఖుడు పెద్దపందిరి వేయించాడు. ఇతడు నిన్నటి సాయంత్రం గాంధిజీని దర్శించి, తనఇంట కొద్దిసేపు వుండవలసిందని వేడుకొన్నాడు. ఈ మాల్వీసాహెబు మహాత్మునికి కొన్ని పండ్లను సైతం బహూకరించాడు. గాంధిజీ వాటిని తనచుట్టూ చేరిన పసిపిల్లలకు పంచిపెట్టాడు. గాంధిజీలాంటి మహాపురుషుడు తమ గ్రామానికి రావడం పెద్ద విశేషమే నని తాను, తన సహచరులూ భావిస్తున్నట్లు మాల్వీసాహెబు తెలియజేశాడు. పోలీసు సూపర్నింటెండెంటు, ఆయన సాయుధ భటుల ప్రసక్తి వచ్చింది. ఈసందర్భంలోనే మాల్వీ ఫజ్లుల్‌హక్ ఇంటినుంచి గాంధిజీ ఎకౌయకిన చాంద్‌పూర్‌కే దారితీశారు. చాంద్‌పూర్ చేరేసరికి ఉదయం 9 గంటలైంది

ఇటీవల అల్లరులు జరిగినతర్వాత ఏర్పడిన కొత్తబజారునుండా మహాత్ముడునడిచి వెళ్లాడు.

చాంద్ పూర్ ను సమీపిస్తుండగా సురేన్ బోస్ 'రామధున్' కీర్తనలు బిగ్గరగా పాడడం మొదలుపెట్టాడు. అనుచరులుకూడా ఆ కీర్తనను అందుకొని పాడారు. సురేన్ బోస్‌గారు చాంద్‌పూర్‌లో మహాత్ముని శాంతిస్థాపనా కార్యక్రమాన్ని సాగిస్తున్న ప్రత్యేకోద్యోగి. గ్రామ సేవాసంఘసభ్యులు, తదితరులు రామనామ సంకీర్తనం జరుపుకూండగా మహాత్ముడు చాంద్‌పూర్ గ్రామంలో ప్రవేశించాడు. ఆ గ్రామప్రజలు అనేకమంది వచ్చి సాష్టాంగ పడి నమస్కరించి మహాత్ముని సన్మానించారు. స్త్రీలు తమ ప్రాంతీయ ఆచారాన్ని బట్టి 'ఉలుధ్వని' చేసి సత్కరించారు.

చాంద్‌పూర్‌లో మహాత్ముని ప్రత్యేక కుటీరాన్ని ఆగ్రామ కాంగ్రెసు సేవకులలో ఒకరైన ఆనాని మజుంబార్‌గారి ఇంటి వద్దనే ఏర్పాటు చేశారు. మజుంబారిగారి ఇంటవున్న స్త్రీలు గాంధిజీని సన్మానించి తమ ఇంటికి తీసుకు వెళ్లారు.

మహాత్ముని ఎనిమిదిమంది సాయుధ పోలీసుభటులు అనుసరిస్తున్నారు. తనకు ఇట్టి పోలీసు రక్షణ ఏమాత్రం అవసరం లేదని చెప్పినప్పటికీ, వీరు వెళుతున్నారు.

వీటన్నిటికీ గాంధిజీ వెంట ఇంకొన్నిరోజులు అనుచరులు మాత్రమే వున్నారు. ఈ నెల్లురిలో నిర్మల జోస్‌గారు ఒకరు. వీరు బెంగాలీ రుబాసీగా పనిచేస్తూ మహాత్మునికి సహాయపడతారు. రెండవవారు పరశురాంగారు. వీరు గాంధిజీకి స్టీనోగ్రాఫర్. మహాత్మునికి శౌచలేని సౌకర్యాలనుగురించి శ్రద్ధవహించడానికి మను గాంధి కుమార్తె వున్నది. నాల్గవవారు జి. రామచంద్రన్‌గారు. రామచంద్రన్‌గారు దాదాపు మాసంరోజుల క్రితమే శ్రీరాంపూరువచ్చి, గాంధీజీతో వుంటున్నారు.

గాంధిజీ చాంద్‌పూర్‌లో నాల్గురోజులపాటు మకాం చేయదలిచారు. జనవరి 7 వ తేదీ మొదలు ప్రతిరోజు సాయంత్రానికి ఒక్కొక కొత్తగ్రామం చేరడానికి ప్రణాళిక కార్యక్రమం నిర్ణయించుకున్నారు. ఏరోజు రోజు మూడు మైళ్లకంటె ఎక్కువ నడవకూడదనికూడా సంకల్పం. ఈవిధంగా ఫిబ్రవరి 1 వ తేదీ వరకూ 26 గ్రామాలలో సంచారం చేయడానికి వీలవుతుంది. తిప్పేరాజిల్లాకు చెందిన హస్నాబాద్ అనే గ్రామాన్నికూడా ఈ పర్యటనలోచేర్చారు. హస్నాబాద్‌కూ చాంద్‌పూరుకూ దూరం జాదాపు 30 మైళ్లు. జనవరి 3వ వారంలోగాని, 4వ వారంలోగాని మహాత్ముని పర్యటనకు చిన్న ఆటంకం కలగవచ్చు. తిప్పేరా జిల్లాలోని అగ్రహారాలకు పట్టణానికి వెళ్ళవలెనని మహాత్ముడు ఉద్దేశిస్తున్నాడు.

నిత్య కార్యక్రమం

గాంధిజీ నిత్యకార్యక్రమం ఈవిధంగా వుంటుంది: ప్రతిరోజూ ఉదయం 3 గంటలకు నడక ప్రారంభం. మూడువైళ్ల దూరంలోవున్న గ్రామాన్ని ఉదయం 9-30 గంటలకు చేరడం. వట్టు మర్దన చేయించుకోవడానికి, భోజనం చేయడానికి మధ్యాహ్నం వరకూ పడుతుంది; తర్వాత అరగంటసేపు విశ్రమించడం; కొంచంసేపు నూలువడకడం నూలువడకడంలో గ్రామప్రజలకూ దాపాల్గొంటారు. నూలువడకడం పూర్తి అయిన తర్వాత సాయంత్రం 4 గంటలకు అపరాహ్ణ భోజనం; తర్వాత అరగంటకే ప్రార్థన ప్రారంభ మవుతుంది. ప్రార్థన పూర్తికాగానే, గ్రామంలోని ప్రజల ఇళ్లకు స్వయంగావెళ్లి, దాదాపు 2 గంటసేపు వారితో యథేచ్ఛగా మాట్లాడి, వారి కష్టసుఖాలను తెలుసుకోవడం, ఆపిమ్మట కుటీరానికి చేరడం.

మహాత్ముని ఉపయోగంకోసం ప్రత్యేకంగా తయారుచేసిన పడకడానికి వీలైన ఒక చిన్న కుటీరాన్ని వెంట తీసుకుపోతున్నారు. ఏ వూరు వెళ్ళితే ఆ వూళ్లో జేరా మారికగా ఈ చిన్నకుటీరాన్ని ఏర్పాటుచేసుకోవచ్చు. ఇది దాదాపు 13 అడుగుల పొడుగూ, 7½ అడుగుల వెడల్పూ వుంటుంది.

మంచువల్లా, వాసనవల్లా ప్రదేశం చాలా శీతలంగా వున్న కారణం చేత, గాంధిజీ తన కుటీరంలో విశ్రమించడానికి నీలుగా తేలికైన చిన్నమంచాన్ని కూడా తీసుకు వెళుతున్నారు.

తన రాకవల్ల ఆయా గ్రామాలలోని ప్రజలకు ఏవిధమైన అసౌకర్యాన్నీ కలిగించకూడదనే ఉద్దేశంతో ఈ ఏర్పాటు చేసుకున్నారు. సాధ్యమైనంతవరకు ప్రజల పూరి గుడిసెలలోనే మహాత్ముడు బస చేస్తాడు. ఏవూళ్ళోనైనా వీలైకపోతే ఈ కుటీరాన్ని ఏర్పరుస్తారు. ఇద్దరు నలుగురు మాత్రం దీన్ని నుంచుగా మోసుకు పోవచ్చు.

ప్రతి గ్రామానికి వెళ్లగానే అక్కడ ఎన్తెముది ప్రజలున్నారు, వారి ఆర్థిక స్థితిగతులేమిటి అనే వివరాలను తెలియజేసే ఒక చిన్న నివేదికను గ్రామవాసులే మహాత్మునికి అందజేస్తారని తెలుస్తున్నది.

మహాత్ముడు శ్రీ రాంపూర్‌కువచ్చి దాదాపు ఆరువారాలైంది. గాంధిజీ పర్యటన ప్రారంభంగా శ్రీ రాంపూర్ శిబిరాన్ని ఎత్తివేయడమైంది.

ప్రతి గ్రామంలోనూ మహాత్ముడు మామూలుగా సాయంత్రం 4-30 గంటలకు ప్రార్థన ప్రారంభిస్తారు.

పత్రికా విలేఖరులు గాంధిజీ వెంట కొంతదూరం మాత్రమే వెళ్లుతారు. చాలామంది తనను అనుసరించడం మహాత్మునికి ఇష్టం లేదు. ప్రతిరోజూ సాయంత్రం విలేఖరుల ఉపయోగం నిమిత్తం ఒక చిన్న ప్రకటనను మహాత్ముని అనుచరులు అందజేస్తారు. గాంధిజీ పర్యటన విశేషాలను అందులో పొందుపరుస్తారు.

వీడ్కోలు సందేశం

జనవరి 1-వ తేదీ సాయంత్రం శ్రీరాంపూర్‌లో జరిగిన ప్రార్థనసభలో మహాత్ముడు ఇలా ఉపన్యసించాడు: "నేను ఇక్కడికి నవంబరు నెల 20 తేదీన వచ్చాను. ఉత్తమరీతిని ఈ గ్రామప్రజలు సత్కరించినందుకు కృతజ్ఞుడను. గ్రామప్రజలేకాక, నాకు వసతి సౌకర్యం చేకూర్చిన ఇంటివారికూడా ఎంతో సుకర్యాన చేశారు. శ్రీరాంపూర్‌లో మరికొంతకాలం వుండవలసిందని ప్రజలు కోరుతున్నారు. ఐతే, కాశ్మీరుకెళ్లాలనేను నిర్ణయం చేయడానికి వీలైదు. రేపు ఉదయంనుంచి గ్రామగ్రామానికి పర్యటనం ప్రారంభించబోతున్నాను. ఇదివరలో దండియాత్ర సాగించినపుడు, లక్షలాది ప్రజలు నావెంట వచ్చారు. ఈసారి ఒంటరిగా మాత్రం వెళ్లుతున్నాను."

క్రిస్టియన్ పంచాంగం ప్రకారం ఈరోజు ఉగాది. రాజకుమారి అమృతకౌర్ తనకు బహూకరించిన బైబిల్ గ్రంథంలో నుంచికొన్ని శ్లోకాలను గాంధిజీ ప్రార్థనకు చదివివినిపించాడు. దుబాసీ నిర్మల జోస్ గారు వాటికి బెంగాలీ భాషలో టీకా తాత్పర్యాలు చెప్పారు.

డిసెంబరు 31 వ తేదీ శుక్రవారం సాయంత్రం శ్రీ రాంపూర్ ప్రార్థనసభలో మహాత్ముడు నెహ్రూ, కృపలానీ ప్రభృతుల రాక ప్రస్తావన తెచ్చాడు. "రాజ్యాంగ నిర్మాణసభలో నూతనసభ్యుల తీసుకోడానికి నాయకులు ఇక్కడికి వచ్చారు. హిందూ ముస్లిం ఐక్యతే వీరు జరిపిన సంభాషణలకు ప్రాతిపదిక. నా చేత కొన్ని ప్రతిపాదనలను చేయించుకొని వెళ్లడానికి వీరు రాలేదు. హిందూ ముస్లిం ఐక్యతా సాధనకై నేను చేస్తున్న పనిని వీరు పత్రికలలో చదివి తెలుసుకున్నారు. నా పనిని స్వయంగా చూద్దామనే ఉద్దేశంతోనే వీరువచ్చారు. నవఖాలీలో జరిగిన విధంగా దురంతాలు యావద్భారతదేశంలో నూ జరగకుండా వుండేట్టు చేయవలెనన్నది వీరి సంకల్పం. రాజ్యాంగపరిషత్తు విషయంలో హిందువులు, ముస్లిములు కలహించుకోకుండా వుండడానికి సలహాఇచ్చి సహాయపడవలసిందని కోరారు. వీరర్థం వారికీ కాంగ్రెస్ ప్రతిపాలనంస్థ కాదు.

నాకుమరలు నేను ఏదైనా కొత్త ప్రతిపాదనలను చేయలేదు. ముందు శాసన రాజ్యాంగసమస్యలను గురించి లిఖితపూర్వకంగా కొన్ని సూచనలను మాత్రం అందజేశాను. ఈసూచనలపై ఆధారపడి కాంగ్రెసు కార్యవర్గం కొన్ని నిర్ణయాలు చేస్తుంది".

ఠక్కర్ బాబా ప్రకటన

అఖిలభారత హరిజనసేవకసంఘ ప్రధాన కార్యదర్శి ఏ. వి. ఠక్కర్ బాబాగారు ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి ఈ కింది విధంగా తెలియజేశారు: "నవఖాలీ, తిప్పేరాజిల్లాలలో ఇటీవల జరిగిన దురంతాలలో ధ్వంసమైపోయిన ఇళ్లను పునర్నిర్మించడానికి వీల్లేకపోతున్నది. ప్రభుత్వం మంజూరుచేసిన డబ్బు చాలాస్వల్పం కావడమే ఇందుకు కారణం. గృహనిర్మాణ పరికరాల ధరలు యుద్ధానికి పూర్వం కంటె ఇప్పుడు మూడు నాలుగు రెట్లు పెరిగిపోయి వున్నవి. ప్రభుత్వం కుటుంబానికి రు 250 లు, లేదంటే రు 350 లు మాత్రమే మంజూరు చేసింది. ఇంత స్వల్ప ధనసహాయం ఒక చిన్న గుడిసె వేసుకోడానికైనా సైకం సరిపోదు. పైగా గృహపరికరాలు ప్రభుత్వం ద్వారాగాని లభ్యంకావు. వాటిని ఈ ప్రాంతానికి చేర్చుకోడంకూడ పెద్ద చిక్కుగనే వున్నది.

ఆస్తులను, ఇళ్లను కోల్పోయిన ప్రజలు తీవ్రమైన చలిలో నానాబాధలు పడుతున్నారు."

ఠక్కర్ బాబాగారు ఈ సాయంత్రం ఢిల్లికి ప్రయాణమై వెళ్లుతున్నారు.

జగజీవన్‌రామ్

కలకత్తా, జనవరి 2: కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖ మంత్రి జగజీవన్‌రాంగారు జనవరి నెల 15 తే నాటికి నవఖాలీజిల్లాలోని హోమచార్ అనే గ్రామానికి వస్తారని తెలుస్తున్నది ఇటీవలి అల్లరులలో అక్కడ నిన్నుజాతిప్రజలకు వాటిల్లిన నష్టాన్ని అంచనావేయడమే వీరి రాకకు ఉద్దేశ్యమని ఠక్కర్ బాబాగారు తెలుపుచున్నారు. ఫిబ్రవరి మాసారంభంలో మహాత్ముడు కూడా ఈప్రాంతానికి రాబోతున్నట్లు వీరు చెబుతున్నారు.

కౌలినడకపై మహాత్ముని గ్రామసంచారం ప్రారంభమైన విధానాన్ని 'హిందూ' పత్రిక విలేఖరి ఇలా తెలియజేస్తున్నాడు: "ఒకవైపు చలి గజగజ వణికించేస్తున్నప్పటికీ గాంధిజీ సంకల్పించిన మహాయాత్ర నేడు ప్రాతఃకాలం (జనవరి 2) ప్రారంభమైంది. సతీశ్ దాస్‌గుప్త, డా॥ సుశీలానాయర్, నిర్మలకుమార్ బోసుగారలు మహాత్మునితోనే వున్నారు. ఆజాద్ హింద్ ఫౌజుకు చెందిన సర్దార్ జీవన్ సింగ్‌గారు, వారి వాలంటీర్లు ఒక చెదరకక్రకు డోలీకట్టి గాంధిజీని అనుసరించారు. కౌలినడకవల్ల మహాత్ముడు దారిలో అలసిపోయే పక్షంలో, ఈ డోలీలో ఎక్కించుకుందామని వీరిఉద్దేశము.

మహాత్ముడు మామూలుప్రకారం ఒక గ్లాసెడు పండ్లరసం పుచ్చుకొని, టంచనుగా 7-30 గంటల కయేసరికల్లా తనయాత్రను ప్రారంభించాడు.

కొత్తగడ్డిని, ఆరీ అరకుండావున్న వరిచేలనుండా గంభీరవదనంతో మహాత్ముడు చాంద్‌పూర్ గ్రామానికి నడక ప్రారంభించాడు. నడుస్తూ నడుస్తూ ఒక హరిజన కృషీవలుని కుటీరంవద్ద గాంధిజీ కొద్దిసేపు ఆగాడు. ఆహరిజన కృషీవలుడు అత్యంతభక్తి ప్రేమలతో ఒక గ్లాసెడు నారింజపండ్లరసం ఇచ్చాడు.

శ్రీ రాంపూర్‌కూ, చాంద్‌పూర్‌కూ మధ్య శివపూర్ అనే ఒకగ్రామంవున్నది. శివపూర్ చేరగానే, ఒక ముసలవాడొచ్చి, మహాత్ముని కరకరశాల పండ్లనూ బహూకరించాడు. గాంధిజీ వాటిని పుచ్చుకొని చుట్టూవున్న పసిపిల్లలకు పంచిపెట్టాడు. మహాత్ముని రాకచే తనకుటీరం పావనమైందని ముసలవాడు చాలాసంతోషించాడు. మరొక పర్యాయం తమ గ్రామానికి రావలసిందనికూడా గాంధిజీని ఈ ముస్లిం వేడుకున్నాడు.

ఈ సారి మహాత్ముడు వచ్చేసరికి తాను గ్రామంలోని రెండు యూనియనులకు చెందిన ముస్లిములను ఒక చోట చేరుస్తానని, రెండు యూనియనులవారూ మహాత్మునితో సంప్రతిస్తారని కూడా అన్నాడు. అందుకు గాంధిజీ సమ్మతించి, ముందుకు సాగిపోయినాడు.

శివపూర్ దాటి కొంచందూరం వెళ్లిన తర్వాత నురేన్ బోస్ రామధున్ పాడడం ప్రారంభించాడు. గాంధిజీ అనుచరులందరూ ఆ పాటను పంతు పలకడం ప్రారంభించారు.

శ్రీరాంపూర్ నుంచి బయలుదేరేటప్పుడు మహాత్ముని వెంట పది పన్నెండుమంది కంటే ఎక్కువ వుండరు. ప్రయాణం సాగినకొద్దీ వీరి సంఖ్య పెరిగి పోవడం మొదలు పెట్టింది. పోలాల మధ్యగా వున్న పన్నని కాలిదారిమీద ఇంతమంది జనసూపరంగా జారుతీరి నడవడం చూస్తే కళ్లకు రమణీయంగా కనబడింది.

అర్జెంటినానుండి లేఖ

శ్రీరాంపూర్, జనవరి, 1. "నేను పంపుతున్న వ్యంగ్యచిత్రానికి బదులుగా మీరే వ్రాలను నాకు పంపండి" అని కోరుతూ బ్యూనస్ ఎయిరీస్ నుంచి ఒక వ్యక్తి మహాత్మాగాంధీకి ఒకలేఖవ్రాశాడు. "సీవర్ గాంధీ" అనే చిరునామాతో అర్జెంటైనా నుండి యీలేఖ యీవ్యాపారపాలో మహాత్మునికి చేరింది.

"స్టాలిన్ - గాంధీ" అనే శీర్షికతో యీ వ్యంగ్య చిత్రం వ్రాయబడింది. మీరు ప్రారంభించిన కార్యక్రమాన్ని ప్రశంసనీయంగా నిర్వహించగలరులకు భగవంతుడు మీకు చిరాయురారోగ్యములు ప్రసాదించుగాక నేనిప్పుడు మీకు పంపుతున్న యీ వ్యంగ చిత్రానికి బదులుగా మీ చేత్రాలను మీరు నాకు పంపుతారని ఆశిస్తున్నాను! అని ఆయన తన లేఖలో వ్రాశాడు.

గాంధిజీకి సురవర్ధి లేఖ

చాంద్‌పూర్, జనవరి, 3. గాంధీజీ కొంచెము అలసినట్లు కనుపించి నప్పటికీ మొదటిరోజు కౌలినడక ప్రయాణానికి బాగానే తట్టుకున్నాడు.

తాను యాత్ర ప్రారంభించబోతున్నట్లు మహాత్ముడు బెంగాలు ప్రధానికి వ్రాసిన లేఖను ప్రధాని సురవర్ధి బాబు వ్రాసినట్లు తెలుస్తున్నది. యాత్ర జయప్రదమగుగాక అని ఆశీర్వదిస్తూ ప్రభుత్వం శక్తి కొద్దీ ఆయనకు సహాయపడుతుందని కూడ సురవర్ధి మహాత్మునికి తెలియజేశాడట. అ. ప్రె.

గాంధీజీవద్దకు బీహారు రాయబారం

కలకత్తా, జనవరి 3: మహాత్ముని తో సంప్రతించడానికి బీహారు రెవిన్యూ మంత్రి కృష్ణవల్లభ సహాయ్, జే. డబ్ల్యు. హాల్టన్, రిలీఫ్ కమిషనర్ టి. పి. సింగ్‌గారలు విమానంలో నేటి ఉదయం నవఖాలీకి ప్రయాణమై వెళ్లారు. బీహారుమాన్పాలో కొందరికోసం సహాయార్థం తాము సాగిస్తున్న కార్యక్రమాన్ని వీరు గాంధీజీకి నివేదిస్తారు.

పరోటిట్ ప్రకటన

(1 వ పేజి తరువాయి)

స్థితులను పరిశీలించ వచ్చిన ఫ్రెంచి కలసరాజ్య శాఖామంత్రి, మేరియన్ మాటెట్‌ను కలుసుకొని పరిస్థితులను గురించి స్వయంగా సమాచారాలు జనవరి కడపటూ పడుతున్నానని, వీలైనంత త్వరలో యుద్ధాన్ని విరమించుటకు సుముఖంగానే వున్నామని వీట్ నామీస్ అధ్యక్షుడు హోచిమిన్హ్ అన్నాడు."

మెరియన్ మాటెట్ వారాలపైగా సైగాన్‌నుంచి విమానంలో హనోయ్ వెళ్లాడు. అయితే మాటెట్ డా॥ హెచిమిన్హ్‌ను కలుసుకొంటాడా లేదా అన్న విషయం నిర్ధారణగా తెలియడంలేదు. కాని ఇప్పుడే యీ విషయమై సైగాన్‌లో ఊహాగానం బయలుదేరింది.

నోయెన్ తాన్‌హాతో

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెని లి॥ విశాఖపట్టణము.

నోటీసు

మెసర్సు బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెని లిమిటెడ్ వారి యస్. యస్. "ఎక్మా" విశాఖపట్టణము నుండి రంగూనుకు 1947-వ సం॥ జనవరి 8, 18, 28-వ తేదీలను బయలుదేరును.

బర్మాకు తిరిగి వెళ్లదలచుకొన్న ఎవాక్యూయి ఐడెంటిటి సర్టిఫికేట్లు కలవారెల్లరు విశాఖపట్టణములోని బర్మా ఎవాక్యూయీల ట్రాన్సిట్ క్యాంపు మల్కాపురమువద్ద పాసెంజర్ ఆఫ్ ఎమిగ్రెంట్సువారి పరీక్షకు హాజరు కావలయును. వారి అధికారమును పొందినవారికి బర్మా వెళ్లుటకు టిక్కట్లుయివ్వబడవు. గనుక ప్రయాణీకులు 8 లేక 18 రోజులు ఓడ బయలుదేరకపూర్వమే వచ్చి అట్టి అధికారము పొందుట మంచిది. ప్రయాణీకు లెల్లరకును వేక్సినేషన్ సర్టిఫికెట్లు ఉండవలయును.

ఎస్. ఎస్. జలగోపాల్ మదరాసునుండి సింగపూరుకు

పైస్టీమరు ఈ రేవునుండి 1947 జనవరి 17-వ తేదీగాని ఆ ప్రాంతములో గాని బయలుదేరును.

సింగపూరుకు వెళ్ళదలచిన ప్రయాణీకులు, ఇండియా గవర్నమెంటువారిచే జారీ చేయబడిన ప్రయారిటీ సర్టిఫికెట్లను, పర్మిట్లను యిచ్చుటకు అధికారము పొందిన ఆఫీసరులనుండి యెంట్రి పర్మిట్లను కలిగియుండవలెను. ఇండియన్ నేవలాటివారి విషయములో మద్రాసు, 78, పూనమల్లి హైరోడునందలి ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్సు వారిచే జారీచేయబడిన సర్టిఫికెట్లను కలిగియున్నను అభ్యంతరము లేదు. 1946-వ సం॥ సెప్టెంబరు 14-వ తేదీ ఇండియా గవర్నమెంటువారి సర్క్యులరు ప్రకారము, స్పోటకమునకుగాను టీకాలు వేయించుకున్నట్లు స్టాండర్డు ఫారములలో సర్టిఫికెట్లను గూడ పొందియుండవలెను. ఈ సర్టిఫికెట్ల కాపీలు స్టీమరుయేజంట్లవద్ద దొరకును.

ప్యాసేజి చార్జీలు

1-వ తరగతి	రు. 419/8/-	భోజనముతో.
2-వ తరగతి	రు. 281/5/-	,,
జక్ తరగతి	రు. 63/9/-	,,

వెంటనే సిండియా యేజంట్లయిన దిగువవారివద్ద బుకింగు చేసికొనుడు.

మెసర్సు. కె. పి. వి. షేక్ మహమ్మద్ కాదర్ అండు కంపెనీ
109, అంగప్పనాయకన్ వీధి, జార్జిటౌన్, మద్రాసు.

మరా:—త్రొక్కిడి లేకుండుటకుగాను ప్రయాణీకులు ముందుగానే టిక్కట్లు తీసికొనవలెనని కోరబడుచున్నారు. Easterns.

ఫోన్: B. B. 5813. Telegram Mitikatel.

వెంటనే అమ్మకమునకు

అన్నిరకముల మోటార్ యింజనులు, యిదివరకు వాడినవి, అనేకము అమ్మకమునకు వెంటనే దొరకును. ఆటోమోబైల్ యింజనీర్లకు మంచి తరుణము.

మిగతా వివరములకు:

COOCH BEHAR INDUSTRIES LTD.,
174, Harrison Road, Calcutta.

వి. రాధాకృష్ణ అయ్యర్, B.A B.L. అడ్వకేటు, మదరాసు వ్రాయునది.

"పండిట్ స్వామి ఎస్. శ్రీనివాస అయ్యంగారు వారి "మయూరకాయకల్ప"మను దివ్య ఔషధమును, అతిమాత్రవ్యాధికి రిజిష్టర్డు పేటెంటు మందుగా చేసిరి. ఈ మందును గూర్చి అనేక డాక్టరవద్దనుండి వ్యాధిగ్రస్తులవద్దనుండి వచ్చిన సర్టిఫికెట్లను నేను చిత్రపాందునప్పుడు చూచినాను. ఈ మందు దినదినము ప్రఖ్యాతి పొందునది. ఇండియాలో అన్నిచోట్లనుండి, బర్మా, సింగపూరునుండి ఆర్డర్లు వచ్చుచున్నవి.



11-D, పోలీసుకమీషనర్ ఆఫీసు రోడ్డు, ఎగ్మూరు, మద్రాసు.



బిటాకేఫిన్

(తలనొప్పి బిళ్లలు)

అన్ని నొప్పులను, జ్వరములను తుడుచును. తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్ర రాకుండుట, తీళ్ళనొప్పులు, మలేరియా, శ్రీలసహిస్థునొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వారుకొను విధము పొట్లములో నుండును.

పొట్లం 3 బిళ్లలు 1 అణా.

బిటాలాక్స్

(చాకొలెట్ భేది బిళ్లలు)

సులభవిరేచన సౌకర్యము ఇది చాకొలెట్ భేది బిళ్లలు, సులభవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.

పొట్లం 2 బిళ్లలు 1 అణా.

అన్నిచోట్ల దొరకును.

Stockists: M/s. DADHA & Co., P. T. Madras.
Ceylon Agent: Mr. M. K. KAPADIA, 100, Second Cross St., Colombo.

Manufactured by:
BOMBAY TABLET MFG. Co.,
P. O. Box 2092, BOMBAY. 3



టేబిల్ టెన్నిస్ పోటీలో ఆంధ్రునివిజయం: ఇటీవల మద్రాసులో జరిగిన అఖిలభారత టేబిల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పందెములలో వి. శివరామన్ గారు (కుడివైపు) గెలుపొందారు. వీరిద్దరూ డబుల్సులో గెలుపొందారు.

కార్మికులు తమమేలుకే సమ్మెలు మానాలి

జగజీవన్‌రామ్ హితవు

చెన్నపురి, జనవరి 2: పార్టీ రాజకీయాల కోసం సమ్మెలు చెయ్యకూడదనీ, దేశంలో పరిశ్రమలు అభివృద్ధి అయినప్పుడే కార్మికుల దుస్థితి తొలగగలదనీ భారత ప్రభుత్వపు కార్మిక శాఖాసభ్యుడు శ్రీ జగజీవన రామ్ నేటి సాయంకాలం సెపియర్ పార్కులో కార్మికుల బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

శ్రీ జగజీవనరామ్ బహిరంగసభ అనంతరం కలకత్తా మెయిల్‌లో బెజవాడ వెళ్లారు. మద్రాసు హరిజనాభ్యుదయ శాఖా మంత్రి శ్రీ వేదుల కూర్మయ్య గారు కూడా వారితో బెజవాడ వెళ్లారు.

బహిరంగ సభలో కార్మికులకు హితవు బోధిస్తూ శ్రీ జగజీవన్ రామ్ ఇలా అన్నారు. కార్మికులం దేశానికి వెన్నెముక వంటివారు. వారి అవసరాల పట్ల ఏ ప్రజాప్రభుత్వం అశ్రద్ధ వహించజాలదు.

అయితే దేశంలో పరిశ్రమలు అభివృద్ధి అయితేగాని కార్మికులదుస్థితి తొలగదు. కార్మికులకు యజమానులకు మధ్య సామరస్యం వుంటేగాని పరిశ్రమ అభివృద్ధి పొందదు. కార్మికులు వారి యజమానులకే కాదు, జాతి అభ్యుదయానికికూడా బాధ్యులు.

సంఘాలు స్థాపించుకొని వారి యోగక్షేమాలకోసం పాటుబడడానికి కార్మికులు తప్పకుండా పాటుపడాలి. కొన్ని సమ్మెలను ఆఖరు ఆయుధంగామాత్రమే కార్మికులు ఉపయోగించుకోవాలి. పార్టీ ప్రచారంకోసంకాక కార్మికుల సమస్యల సంఘాలను స్థాపించుకుని తమ యోగక్షేమాలకోసం పాటుబడాలి.

కార్మికుల సంస్థలను విధిగా గుర్తించాలని భారతప్రభుత్వం ఒక శాసనం అప్పుడే ప్రవేశపెట్టింది. దీనివల్ల ఏవైనా తగవులు వచ్చినప్పుడు సమ్మెలు లేకుండా అందరూ సంప్రదించుకొని పరిష్కరించుకోడానికి వీలవుతుంది.

శ్రీ జగజీవన్‌రామ్ భారత ప్రభుత్వంలో ప్రవేశపెట్టబోయే శాసనాలనుగురించి సంగ్రహంగా చెప్పారు.

తగిన కారణాలు ప్రతివాడానికి చాలిన అవకాశం ఇవ్వకుండా కార్మికులను పనినుంచి తొలగిపోకుండా చెయ్యడం కోసం ఒక శాసనం ప్రవేశపెట్టవలెనూ ఒక ఆరోగ్య భీమా బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఫాక్టరీస్ ఆక్టు సవరించబడుతుంది. కార్మికుల నివాసాలకోసం ఈ సంవత్సరాంతంలోగా కనీసం 50 వేల ఇళ్లయినా నిర్మించబడతాయి.

శ్రీ జగజీవన్ రామ్ దక్షిణదేశ పర్యటన ముగించి శోటి ఉదయం చెన్నపురి వచ్చారు. వారిని ఉత్తర భారతీయ సంఘంవారు సన్మానం చేశారు.

కృష్ణంపేటలో అది ఆంధ్ర యువజన సంఘంవారి కస్తూరిబా గ్రంథాలయాన్ని తెరిచారు.

శ్రీ జగజీవన రామ్‌గారికి మైలాపూర సి. యస్. హైస్కూలులో భారతజాతీయ స్వచ్ఛంద సేవాదళంవారి సన్మానం పొందారు. హరిజన నేతలైన దివాన్ బహదూరు వి. భాస్కరం అయ్యంగారు 71 వ జన్మదినోత్సవానికి హాజరై వారిని ప్రశంసించారు.

చరఖా ప్రచార సభను ప్రధాని సందర్శనం

చెన్నపురి, జనవరి 2. మద్రాసు ప్రధాన మంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీయం భక్తవత్సలంగారు నేడు సాయంకాలం బ్రాడ్వేలో చరఖా ప్రచార సభను సందర్శించారు. సభాఉద్దేశాన్ని గురించి ఫిర్కా ఖాదీ ఆఫీసర శ్రీ పి. కె. చంద్రశేఖర్ మొదలియార్ ప్రధానికి వివరించి చెప్పారు.

రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు

మద్రాసు సమావేశ తీర్మానాలు

జనవరి 1 వ తేదీన మద్రాసు పచ్చయప్ప కళాశాలభవనంలో రామకృష్ణ రాజుగారి అధ్యక్షతన సమావేశమైన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు వారుచేసిన తీర్మానాల సారాంశం:

శ్రీ పండిత మదనమోహన మాలవ్యాగారి మరణమునకు సభవారు విచారమును తెలుపుచు విరునిమిషములు శాంతముగ నిలబడిరి. అన్నివిధములయిన మేనేజిమెంట్లలోని స్కూళ్లలో బరిచేయు పండితులకు స్కూలు అసిస్టెంట్లతో సమానమయిన జీతాల స్కేలు నిర్ణయింపగోరుచు గవర్నమెంటు ఉద్యోగులకిచ్చిన ఇంటరిం రిలీఫు, బోనస్, ఇప్పించగోరుచు తీర్మానించారు. విద్యాశాఖామంత్రి ప్రకటించిన ప్రశ్నావళిలో ఆంగ్లభాషా యోగ్యతల ననుసరించి పండితులను రెండువర్గాలుగా విభజించుట అనుచితమని తెలుపుచు పండితులందఱు ఎల్. టీలతో సమానముగ ఒకేవర్గములో చేర్చవలెనని తీర్మానించారు. పండితుల జీతన గౌరవాదులను గూర్చి S. I. T. U. వారు గవర్నమెంటుకు పంపిన విన్నపమును నిరసించి వారు చూపిన సంకుచితదృష్టిని తీవ్రముగ ఖండిస్తూ తీర్మానించారు. పండితులయొక్క నమస్సీల యొక్క కష్టసుఖాలను చర్చించడానికి పరిషత్తే సమర్థత కలిగియున్నదని తెలుపుచు పరిషత్తు శిఫారసులనే స్వీకరించవలసినదిగా ప్రభుత్వమును కోరుచు తీర్మానించారు. హిందూస్తానీ పండితులకు ప్రచారకళిక్షణమును నిర్బంధింపకూడదను ప్రయిజేటుగా ప్రాచ్యవిద్యపరీక్షలకు వయోనిర్ణయము తొలగింపగోరుచు ఆంధ్ర యూనివర్సిటీ ఓరియంటల్ టైటిల్ హోల్డర్సుకు B O.L. పరీక్షలు నేర్పాటు చేయగోరుచు S.S.L.C, T.S.L.C. E.S.L.C. పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల కమిటీలలో పండితులకు తగిన ప్రాతినిధ్య మిప్పించగోరుచు తీర్మానములు చేశారు. ఈ తీర్మానాలను అధికారుల దృష్టికి తొనిపోవుటకు మహాసభాధ్యక్షులు రాజా శ్రీ B. రామకృష్ణరాజుగారికి అధికార మొసగుచు తీర్మానించారు. భీమవరము కాలేజీపండితులు శ్రీ కలిదిండి బంగారురాజుగారు రావోరు పార్టీకమహాసభనుగూర్చి చేసిన యాహ్వానమును ఈ సభవారు అమోదించారు. గ్రాత్త సంవత్సరమునకు కార్యనిర్వాహకసభ్యులుగా ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు.

బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు అధ్యక్షులు. ధరణికోట వేంకటసుబ్బయ్యగారు M A, B Ed., ఉపాధ్యక్షులు. శ్రీ చక్రవేర్తుల సూర్యనారాయణశర్మగారు కార్యదర్శి (కార్యదర్శి) పల్లెకొండ రంగయ్యగారు కార్యదర్శి (సహాయ కార్యదర్శి) పిన్నంరాజు వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు కోశాధికారి (కోశాధికారి), వీరుగారక 16 మంది కార్యకర్తసభ్యులుగా ఎన్నుకొనబడినారు.

ప్రధానికి కాకినాడ వర్తక గుమాస్తాల విజ్ఞప్తి

చెన్నపురి, జనవరి 1: కాకినాడ వర్తక సంఘ కార్యదర్శి శ్రీ పి. శేషగిరి రావుగారు, మదరాసు ప్రధాని శ్రీ ప్రకాశంగారిని దర్శించి వర్తక గుమాస్తాల ఇబ్బందులను గురించి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వమువారు పెట్టబోయే ఉత్పత్తి, కొనుగోలుదారుల సహకార సంఘముల వల్ల వర్తకులకు వ్యాపారము పడిపోవునని ఉద్దేశ్యముతో వర్తకులు గుమాస్తాలను మానిపించి వేయుచున్నదనీ, అట్లు మానిపించిన యవల గుమాస్తాలకు నిరుద్యోగ భ్రాంతికలిగి అన్నవస్త్రములకు చిక్కుపడవలసివచ్చుననీ శ్రీ బెట్టి నిరుద్యోగ భ్రాంతిగలుగకుండా వుండగలందులకు గవర్నమెంటువారు పెట్టబోయే కోపరేటివ్ సొసైటీలలో ఆరితేరిన యీ వర్తక గుమాస్తాలనే ప్రత్యేకముగా చేర్పించవలసినదనీ శ్రీ శేషగిరిరావుగారు కోరారు.

రాఘవమీనన్‌గారి పర్యటనం

ఆహారశాఖ అదనపు మంత్రి ఆర్. రాఘవమీనన్ గారు ఈరోజున ఇళ్లకు బయలుదేరి నంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటనం చేసి తిరిగి 6 వ ఇళ్లకుడికి తిరిగివస్తారు. ఈ పర్యటనంలో వీరు ఉత్పత్తి వివిధరంగ వారుల సహకార సంఘాల స్థాపన విషయంలో అధికార అనధికారాభిప్రాయాలు సేకరిస్తారని తెలుస్తున్నది.

చెన్నపురి ఖాదీ ఆఫీసర్లు

చెన్నపురి, జనవరి, 2. చెన్నపురిలో ఖాదీ ఆఫీసర్లుగా శ్రీ పి. కె. చంద్రశేఖర్ మొదలియార్, శ్రీ సత్యనారాయణగార్లను మద్రాసు ప్రభుత్వం నియమించింది. నగరంలో చరఖా కేంద్రాలను స్థాపించి ఖాదీ ప్రచారం చెయ్యడం వీరి కర్తవ్యం.

క్రోంపేట పారిశ్రామికుల సమ్మె

చెన్నపురి, జనవరి 1: క్రోంపేట్ బ్రోమీ లోదెర్ ఫాక్టరీ కార్మికులు నిన్నటి నుంచి సమ్మెచేస్తున్నారు. పొంగల్ పండుగకు వారికి ప్రతిసంవత్సరం ఉచితంగా ఇస్తున్న వస్త్రాన్ని ఈ సంవత్సరం కంపెనీవారు ఇవ్వనందువల్ల సమ్మె జరుగుతున్నదట.

భాషాప్రయుక్తరాష్ట్ర సమితి సమావేశం

బెజవాడలో జనవరి 17-న

బెజవాడ, డిశంబరు 30: భాషాప్రయుక్తరాష్ట్ర సమితి సమావేశక సభ్యులు నడింపల్లి నరసింహారావు, సమ్మిడిదల సుబ్బారావుగార్లు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షతను ఇటీవల ఢిల్లీలో సమావేశమైన భాషాప్రయుక్తరాష్ట్ర సమావేశ నిర్ణయములను, రాజ్యాంగ పరిషత్తునందు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రతిపాదించిన స్వాతంత్ర్యజ్యోతులకుగా తీర్మానమును, మేము శ్రద్ధగను, గౌరవ పురస్సరముగను, చదివితిమి. అందు నూతనరాష్ట్ర నిర్మాణమునకు సంబంధించినంతవరకు పండిట్ నెహ్రూగారి తీర్మానము తగినంత విశాలముగను, స్పష్టముగను లేదని మా అభిప్రాయము. భావిభారత రాజ్యాంగమున నూతనరాష్ట్ర నిర్మాణము సాధ్యమైనంతలో భాషా సూత్రమునుసరించి జరుగవలెనని ఢిల్లీ కన్వెన్షన్ కోరియున్నది. ఆ విషయము కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ఇదివరకే పొందుపరుపబడి యున్నది. అట్టితరి పండిట్ నెహ్రూగారి తీర్మానమునందు, నూతనరాష్ట్ర నిర్మాణము అనుచోట, "సాధ్యమైనంతవరకు భాషా సూత్రము ననుసరించి" అను మాటలను జేర్చుట అత్యవసరము. దీనినిగురించి రాజ్యాంగ పరిషత్సభ్యులకు అవసరముగ విన్నవించుట మన ప్రస్తుత కర్తవ్యము. ఈ సందర్భములో నెహ్రూ పండితుని తీర్మానములో వలయు సవరణలను గావించు విషయమై యోచించుటకును సాధారణముగ దేశమందీ భాషా రాష్ట్రోద్యమమును కొనసాగించుటకును, బెజవాడలో జనవరి 17 వ తేదీన భాషాప్రయుక్తరాష్ట్రసమితి ప్రథమ సమావేశము జరుపుటకు ఉద్దేశించితిమి. ఈ సమావేశమునకు శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారు సన్మానాధ్యక్షులుగనుండుటకు దయతో నంగీకరించిరి. ఇందుకు యిప్పటివరకు సభ్యులుగ నుండ నంగీకరించినవారును, తదితర అభిమానులును యీ సమావేశమునకు తప్పక హాజరై సభను జయప్రదము గావించెదరు గాక యని ఆశించుచున్నాము.

కర్నూలుజిల్లా ఇరిగేషన్ మహాసభ

కర్నూలు, జనవరి 1: కర్నూలుజిల్లా ఇరిగేషను మహాసభ 7 వ తేదీన నంద్యాలలో జరుగనుంది. పార్లమెంటరీ కార్యదర్శి ఎన్. శంకరరెడ్డిగారు అధ్యక్షతవహిస్తారు. మంత్రి భక్తవత్సలంగారు ప్రారంభోపన్యాసం చేస్తారు. ఇదే ఆహ్వానంగా అందరూ రాస్త్రార్థ అని ఆహ్వానసంఘకార్యదర్శి నివర్తి వెంకట సుబ్బయ్యగారు వ్రాశారు.

56 మూటల వేరుశనగ పిట్టు పట్టుబడుట

తాడిపత్రి, డిసెంబరు 29: స్థానిక సబ్ ఇన్‌స్పెక్టరు జి. కె. నాయుడుగారు మొన్నను యాడికినుంచి కర్నూలుజిల్లాకు పర్మిట్ లేకుండా లారీలో రవాణా అవుతున్న 56 మూటల వేరుశనగ పిట్టును పట్టుకొన్నారు. స్వ. వి.

పడవలనివచ్చుననిన్నీ, కొబట్టి నిరుద్యోగ గ్రాంతిగలుగకుండా వుండగలందులకు గవర్నమెంటువారు పెట్టబోయే కోపరేటివ్ సొసైటీలలో ఆరితేరిన యీ వర్తక గుమాస్తాలనే ప్రత్యేకముగా చేర్పించవలసినదనిన్నీ శ్రీ శేషగిరిరావుగారు కోరారు.

500 పౌన్లు బహుమతి

24 గంటలలో యౌవనము ననుభవింపుము

యౌవనమును, జీవశక్తిని సంపాదించుటలో జగత్ప్రసిద్ధమైన విటమిన్ టానిక్కను విటోజెన్ పనిచేయుదని ఋజువుపరచు ఎవరికైనను 500 పౌన్లు నగదురూపమున బహుమతి యివ్వబడును. నీవు ఆశాలముతో వృద్ధుడవైనను, దుర్బలుడవైనను, విటోజెన్‌ను వుపయోగించి, దాని మహత్తరశక్తిని నీపై ప్రదర్శించుట కొకసారి యవకాశ మిమ్ము. 20 రోజులకు సరిపోయే ఒక సీసావెల రూ. 5/- మాత్రమే.

అందరు కెమిస్టులవద్దను దొరకును. లేదా యీ క్రిందివారినుండి వి. పి. పి. గా (తపాలా కర్చులు ఉచితము) తెప్పించుకొనుడు.

టెలిగ్రాము: "VITOGEN" **Vitogen Agency,** టెలిఫోన్. 34059.
Bell Building, Bombay 1.

విద్యార్థులకు ఆదర్శమైన 1947 బహూకృతి



చెల్‌రాడ్ అండ్ కంపెనీ, వైట్‌ఫీల్డువారి ప్రొడక్టు.

ఉచితము ఉచితము



ఆటోమటిక్ అరుగుళ్ల పిస్తోలు

లైసెన్సు అవసరం లేదు.

వాటకాలు, సినీమాలకు, అపాయ సమయములో దొంగలను భయపెట్టటానికి మంచి వుపయోగకరము. ప్రేమ్చినపుడు పొగ, మంటలు వచ్చును. నిజమైన రివాల్వరువలె వుంటుంది. సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (అలారం డిటుక్) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ ఆక్సిడైజ్డు నెం. 666 రు, రు 10/-అదనము రు 1/2/-లు. ప్రతిఆర్డరుతో రివాల్వరు మూసెబుడ్డి ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 2 (2-46)

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A. P. M.) P B 61 (LAHORE)

జాంబక్‌నువాడి మీ కాలి సంకటములను పోగొట్టుకొనుడు

ప్రతిరాత్రి దానితో మర్దన చేయుడు

బాధకర్లించు పాదములకు, వాచిన చీలమండలకు జాంబక్ తోసాటి వేరొకటిలేదు. అనదినము దీనితో చీలమండలక్రింద, అరికాళ్లకు, వ్రేళ్లనడుమ మర్దనచేయుడు. జాంబక్‌లోని పరిశుభ్రమైన మూలికా తైలములుచర్మంలోనికి సులభిమంటను త్వరలో తగ్గించును. కాయలను పోగొట్టును, పసుర్లను మాన్పును తిర్ది సుఖమును పొందుడును.



ఏజంట్లు:—
మెసర్సు దాదా అండ్ కో.,
పి. టి., మదరాసు.

ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు.

ZAM-BUK
జంతువులక్రొవ్వుకలియనిది.

అనేకసంవత్సరాలుగా భారతనారీమణులకు విశ్వసనీయంగా సేవ చేసి. లోధ్ర పౌడ్రగా అపార పడదగిన గర్భాశయ ఔషధమనే ప్రతిష్ఠ నార్జించి స్థిరపరచుకొన్నది.

లోధ్రను వాడితే మంచి ఆరోగ్యము. బలమూ చేకూరుతవి.

కేసరికుటీరము, లిమిటెడ్,
మద్రాసు 14.
ఒరిస్సా, నైజామ్ డొమినియన్సు, ఆంధ్రజిల్లాలు
కమిషనాములకు ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
బరంపురం, నిజాంద్రాబాదు—కొచ్చవాడ—మదురై.

LEPROSY & LEUCODERMA.
Acute or chronic partial or all over the body treated successfully by our safe, sure, world-wide reputed and tested Herbal home-treatment in four weeks. Particulars on request
KAMALA WORKS (A. P.),
Panchpota, BENGAL.

కచేరీపనివారు!

అలసట పోగొట్టుకొనుడు.

వ్యాపారపు పందెమంటే. కఠినతరమైన పనియని అర్థము. కనుక శారీరక, మానసిక శక్తులు. అధికతరముగ వ్యయింప బడుతవి. అరసపు శక్తినిచ్చే బలవర్ధకౌషధముపై పనివారల్ఆధారపడియుండవలెను. అన్నిచోట్ల వైద్యులందరట్టి మందు వింకోలా అనియే జపిస్తారు. St. V.

ప్రకటన

ఇనుము, ఉక్కు వర్తకుల మహాసభ

మద్రాసు ప్రావిన్షియల్ బార్ ఫిల్మర్చంట్స్ కాన్ఫరెన్సు, మద్రాసు ఆర్మీనియన్ వీధిలోని గోఖేల్ హాలునందు 8-1-47 సోమవారము ఉ. 10-30 గం. లకు శ్రీ కె. ఆర్. శ్రీనివాసన్ గారు ప్రారంభింతురు. ద్వంద్వాధికారవర్గముచే యిపుడు నిర్వహింపబడుచున్న ఇనుము, ఉక్కు కంట్రోలుపద్ధతిని నిరసించుటకు యీ సమావేశము జరుగును. ఈ పద్ధతిలో గల అనవసర కాఠిన్యత, ప్రజల అవసరములకు సరిపోని స్వల్ప అలాటుమెంటు, వ్యాపారమునుండి పాతడీలర్లను మినహాయించుట, ఉత్పత్తికేంద్రములనుండి సరాసరి సప్లయిలు చేయుటద్వారా కంట్రోలు స్టాకిస్టులకు పెద్ద ఫాక్టరీలకు చూపుచున్న పక్షపాతము, మొదలైన సమస్యలు ప్రజాబాహుళ్యమునకు సంబంధించినవై యున్నవి. సామాన్యగృహనిర్మాతకు జీవితసౌలభ్యమే దుర్లభముగా నున్నది. ఈ అసమ్మతిని గాఢముగా వెలిపుచ్చుటకు ప్రజల సహకారము ఆశింపబడుచున్నది. ప్రేక్షకుల టిక్కెట్లు రు. 5/-. ఆఫీసులో గాని ప్రవేశస్థలమందు గాని దొరకును. విజిటర్లు స్టాకుహోల్డర్లు డెలిగేట్లుగా హాజరగుటకు కోరుచున్నాము.

ఆఫీసు:—27 లింగి చెట్టివీధి, ఫోన్ 2289 & 2275, మద్రాసు.

మహాసిద్ధి దాతా కవచం

యోగియోగీశ్వరి కోరినట్లు పంచబడుచున్నవి. లక్షరూపాయలు ఖర్చుపెట్టినా, జీవితము ధారపోసినా, సాధింపలేని పని యీకవచం ధరిస్తే సాధింపవచ్చును.

అష్టధాతు కవచం ... రు 7-12-0
బంగారు కవచం ... రు 16-12-0

జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

SRI OMNAMAH YOGALAYA,
(3) Lalbigha. P. O. Katrisarai (Gaya).

బరోడా దంపతులు: మొన్న గురువారం మద్రాసు ఆంధ్రమహిళాసభ భవనములకువెళ్లి, 'చిన్నమాంబ' స్మారక చిహ్నముగ ఒక శరణాలయమును నిర్మించుటకు పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు.

కాంగ్రెసువ్యాఖ్యానానికి బ్రిటన్ కట్టుబడకపోతే ఉద్యమం తప్పదు

లండనులో ముస్లిం కాంగ్రెసు సేవకుని ప్రకటన

లండన్, జనవరి 1: లండన్లో ఒక ప్రముఖ ముస్లిం కాంగ్రెసు సేవకుడు నేడిలా ప్రకటించాడు:— "బ్రిటన్ కాంగ్రెసు వ్యాఖ్యానం ప్రకారం రాజ్యాంగపరిషత్తు కావించే నిర్ణయానికి కట్టుబడిఉండ నిరాకరించినటయితే, దేశంలో తీవ్రమైన ఉద్యమం ప్రజ్వలించి తీరుతుందనే నా అభిప్రాయం." లాంకషైర్ మిల్లులలోనూ బొగ్గుగనులలోనూ తాను అనేకమంది బ్రిటిషు కార్మికులతో సంభాషించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నాననీ, దీనినిబట్టి, బ్రిటన్లోని కార్మికతరగతి యావత్తూ భారతదేశం యెడ సానుభూతి చూపుతున్నదనే తనకు తోచిందనీ, అబీద్ ఆలీగారు రాయిటర్తో అన్నాడు.

"బ్రిటిషు సామ్రాజ్యయంత్రం భారతదేశంలో విభేదాలు కలతలు తెచ్చిపెట్టింది. శస్త్రచికిత్సచేసి, సచ్చుకొని పోయిన గాజుముక్కలను సాంతం బైటికి తియ్యకుండానే గాయం కుట్టివేసిన రోగిలాగా ఉన్నది భారతదేశం పని. లోపల ఉన్న విరిగిన ముక్కలు కూడా తీసివేయించుకోమని బ్రిటన్ భారతదేశానికి హితవు చెబుతున్నది; కాని మొదటి సారి శస్త్రచికిత్సచేసిన డాక్టర్లే ఆ పని చేయవలసి ఉంటుంది. ఆ పని రోగికెలా సాధ్యమౌతుంది!"

అబీద్ ఆలీగారు ఇటీవలనే ఫ్రాన్సు, కెనడా, అమెరికాలలో సంచారం చేసి వచ్చారు. రేపు భారతదేశానికి బయలు దేరుతున్నారు. దోవలో బెల్జియమ్, స్విట్జర్లాండ్, జెకోస్లోవాకియా, టర్కీ మరికొన్ని యూరోపీయ దేశాలు కూడా చూస్తారు.

ఆటంబాంబు ఫలితం పదివేలేండ్లుంటుంది

బోస్టను (అమెరికా) జనవరి 1: బ్రిటిష్శాస్త్రవేత్తయగు ప్రొఫెసరు ఏ. యస్. హాల్డేనుగారు యిలా చెప్పారు: హిరోషిమాలో ఆటంబాంబు ప్రయోగింపబడిన అనంతరము కొంద రింకను ప్రాణాపాయము తప్పి సజీవులై యున్నారు. కాని వారికి కలిగెడి సంతానము చాలా విపరీత ప్రకృతికలదై అనేక విపరీత లక్షణములతో పుట్టగలదు. ఈవిధముగా ఆ మానవసంతానమునందు యీ విపరీతాపలక్షణములు 10 వేల యేండ్ల వరకు తొలగిపోజాలవు. పారంపర్యముగా వంశానుగతముగా మానవుని లక్షణాలు అతని సంతానమునకు సంక్రమింపజేయగల జీవాణువులు కొన్ని మానవశరీరంలో కలవు. మానవ శరీరంలో ఉన్న పొటాసియం అనే పదార్థములో నుండి వచ్చెడి తేజమువల్లను సూర్యకిరణములలో నుండి వచ్చెడి తేజంవల్లను పైజెప్పిన జీవాణువులలో చాలామార్పులు కలుగును.

ఈజిప్టు, సూడాన్ విషయమై త్వరలో బెవిన్ ప్రకటన

లండన్, జనవరి 1: సూడాన్ విషయమై లోగడ బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్కూ ఈజిప్టుప్రధాని సిద్కీపాషాకూ జరిగిన సమాధానాంశముల ఉభయపక్షాలకూ సంతృప్తికరంగా ఉండేవిధంగా అన్వయం చెప్పడానికి ప్రయత్నాలు జరుగుతూఉన్నట్టు తెలుస్తున్నది.

తన భవిష్యత్తును నిర్ణయించుకొనే హక్కు సూడాన్కు ఉండాలని బ్రిటిష్వారు అంటున్నారు. అలాగాదు సైన్యాలు ఖాళీతను గుర్తించి సూడాన్ను ఈజిప్టులో చేర్చివేయాలని ఈజిప్టుమంత్రులు అంటున్నారు. ఈ రెండిటినీ సమన్వయపరచడం చాలా కష్టమైనదని. సిద్కీపాషాస్థానే నొక్రాషీపాషా ఈజిప్టు ప్రధాని అయినప్పటినుంచీ సూడాన్ మరతుల విశదీకరణపై బ్రిటన్-ఈజిప్టు ప్రభుత్వాలకు మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు చాలా నడిచినవి.

సూడాన్ విషయమై ఉభయపక్షాలకూ సమాధానం కుదరకపోయేపక్షంలో బెవిన్ ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక, సూడాన్ సమస్యల గురించి ఒక ప్రకటన చేస్తారు. జనవరి 20వ తేదీన కామన్సుసభ తిరిగి సమావేశమౌతుంది. ఆనాడే బెవిన్ ఈ ప్రకటన చేయవచ్చు.

షియాలపై లీగరు దౌర్జన్యం

బందరు, జనవరి 1: ఇక్కడ ఇనుగుదురులో నివసించే అబ్దుల్ఖాదరు అను ముస్లిం లీగరు తన పొరుగువారైన ముస్లిం షియాలపై చెయిచేసుకొన్నాడనీ, ఆపైన ఉభయపక్షాలూ కొట్లాటకు సన్నద్ధమవుతూన్నారనీ తెలిసి పోలీసువారు సమయానికి జోక్యం చేసుకొని పరిస్థితి చేజారకుండా చేశారు. అబ్దుల్ఖాదరును అరెస్టు చేశారు.

నిన్నరాత్రి వల్లంపాలెంలో పల్లెవాళ్లు కొట్టుకొనగా కొందరికి గాయాలు తగిలాయని తెలిసి పోలీసువారు 7 గురిని అరెస్టు చేశారు. స్వ. వి.

బందరును గురించి నిజాంవారివాకబు

మహాసభలకు నిజాముసుంచి వచ్చిన నవాబులు కొందరు ఈ పట్టణము, కోట చుట్టిచూసి ఈరంతటినీ నిజాము నవాబుతీసికొనే విషయమై ప్రజల అభిప్రాయం వాకబుచేశారు. (స్వ. వి.)

అ. భా. ధర్మసభ

బొంబాయి, జనవరి, 2. అ. భా. ధర్మసభ బొంబాయిలో జనవరి 18 తేదీ నుండి మూడు రోజులు జరుగును. కాశీ ధర్మ సేవా సంఘమునకు జెండిన శ్రీ కర్తాటకీ మహారాజ్ అధ్యక్షత వహించును.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 3:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెడిక్ (సేల్స్ టాక్సుతోసహా) తక్కువ వెల బజారు వెల 76-0-0, 78-0-0.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది.) 1-కి చెక్కురకం స్టాకులేదు. ఎక్సుమిల్లర్ (సేల్స్టాక్సుతో సహా) మదరాసు, "బజారు వెల" 225-0-0, 228-0-0 జెంకాయనూనె 88 పౌనుగల డబ్బా వ్యాపారంలేదు. ఆముదం మిల్ డిలివరీ ఎక్సుమిల్లరు డర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 285-0-0, 290-0-0, చర్కారతయ్యారు, "హోస్పెట" 65-4-6.

బంగారు-వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సరకును 1 కి ఎడ్వర్డు బొమ్మ వెల 65-12-0 పెట్లాబంగారు తులం 102-0-0 మూసబంగారు 100-12-0 నీటు వెండి తులము 100 కి (రేడి) 152-8-0 తులం వెండి 1 కి 1-9-0.

న్యూయార్కు దూదిమార్కెటు

మార్చి వాయిదా ధరలు

న్యూయార్కు, జనవరి 2:

నేటి ప్రారంభం వెల	32.41
నేటి ముగింపు వెల	32.72

మదరాసు బ్రాంచి: సేవన్ ఇన్షూరెన్సు బిల్డింగు, 362, చైనాబజారురోడ్డు, ఎస్ప్లనేడ్ సబ్ ఆఫీసులు: బెంగుళూరు మరియు మధురై.

డాక్టరు నారుకు బహిరంగ ఉత్తరము

శ్రీ వి. వి. పిళ్లై, గోడౌన్ వీధి, మద్రాసు వ్రాయునది:— పది సంవత్సరములుగ నేను జీవశక్తిలేక నరముల దౌర్బల్యమువల్ల కష్టపడుచుంటిని. అనేక వైద్యులవద్ద మందు తీసుకొన్నాను గాని ఉపయోగము లేకపోయెను. అనుభవముగల నా స్నేహితుడు

ఒకడు డా॥ నారు వద్దకు పంపెను. అతనివద్ద మందు వాడితిని. ఇపుడు పూర్తిగ తృప్తి గలిగించెను. డా॥ నారుకు నా కృతజ్ఞతను మాటలలో తెలుపుట అసాధ్యము. వ్యాధిగల నా స్నేహితులందరు నా ప్రాణములను కాపాడిన డా॥ నారు వద్దకు వెళ్లుట యుక్తమని తెలియచేయుచున్నాను.

వీర్యము, జీవశక్తి, నరముల దౌర్బల్యమునకు, శ్వేతము, నిస్సారత, యింకను అనేక స్త్రీపురుషవ్యాధులను నయముచేయుదుము

డా॥ నారు,
సెక్సాలజిష్టు, నారు హాస్పిటల్,
24, బ్రాడ్వే, మదరాసు.

ఉదయం 8 మొదలు 12 గంటలవరకు, సా. 4 మొదలు 7 గంటలవరకు. ఆదివారం, కలవరోజులలో 8-12 వరకు. సాయంత్రము మూసివేయబడును.—రహస్యమైన చికిత్స-జాబులు వ్రాయుటకు స్టాంపు పంపవలెను.

శావలెను

చౌకగా లభించు మా శ్రేష్ఠమైన తలనూనెలు యితర టాయిలెట్ వస్తువులు, నిప్పు పెట్టెలు, సిగరెట్లు క్రొత్తవస్తువులు మున్నగువానికి మంచి షరతులమీద ఏజెంట్లు కావలెను. షరతులకు, కాంపెల్సుకు వెంటనే వ్రాయుడు. 1 (2-33)
International (Agencies) Exchange,
Railway Road, Lahore.

కుష్ఠు బొల్లి

ముఖరోగాదులకు మావద్ద గ్యారంటీతో చికిత్సపొందుడు. వివరములకు: యస్. నుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం. [తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. M



మలేరియావల్ల మరణములు, దైన్యము అనారోగ్యము సంభవించి ప్రతి యేడు లక్షలకొలది కుటుంబములకు దీర్ఘకాలము నిరుద్యోగము, మంచి అవకాశములు తప్పిపోవుట, ధనక్షీణత సంభవించుచున్నవి.

అయితే ఇప్పుడు మలేరియా నివారింపబడగలదు.

మలేరియాను జయించు క్రొత్తగోల్డ్ టాబ్లెట్లను గురించి మీ డాక్టరు నడుగుడు. అది చౌక. తీసికొనుట సులభము. బుద్ధి బలమునకుగాని శరీరపటుత్వమునకు గాని చెరుపుచేయవు.

దాన్నిగురించి మీ డాక్టరు నడుగుడు.
పెద్ద కెమిస్టులందరివద్ద దొరకును.

DISTRIBUTED BY
BOOTS PURE DRUG CO. (INDIA) LTD.
MANUFACTURED BY: BOOTS PURE DRUG CO. LTD., NOTTINGHAM. ENGLAND.

కల్పపండిట్ ఇ. శ్రీనివాసాచారి
27 సం॥ల అనుభవముగల
ఆయుర్వేద వైద్యులు
అతిమూత్రము, క్షయ, కుష్ఠు, వ్రణం, కాయకల్పములందు, స్పెషలిస్టు.
శ్రీ కల్ప
అతిమూత్రమునకు సిద్ధౌషధము
30 రోజుల మందు రూ 20/-
జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు
121, అన్నాపిళ్లైవీధి, జి.టి. మద్రాసు



Telrgrams; "DRUGS" Madras.
రాజా డ్రగ్ స్టోర్సు, నెం. 155, నైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు
కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు
స్టాకిస్టులు: అరవిందం అండ్ కంపెనీ, రాజమండ్రి, కొమ్మూరు వీరభద్రయ్య, నిడదవోలు

Tel. "GAIN" ఫ్యాక్టరీ: "రత్నగూడ"

రేట్లు తగ్గించబడినవి
ఏ. కామాక్షి చెట్టి,
మరాఫ్ మర్చంటు.
బిగ్బజార్ స్ట్రీట్, తిరుచునాపల్లి.
ధరల జాబితా. 1-12-46.

సైజులు	రతి 1-కి	స్పెషల్ క్వాలిటి.	ఫస్టు క్వాలిటి.	సెకండ్ క్వాలిటి.
3-4	Per 100	61—0—0	56—0—0	51—0—0
5-6	,,	55—0—0	50—0—0	45—0—0
7-8	,,	50—0—0	45—0—0	40—0—0
9-10	,,	45—0—0	40—0—0	35—0—0
11-20	,,	40—0—0	30—0—0	25—0—0
21-30	,,	30—0—0	25—0—0	20—0—0

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
రేట్లు బజారుధరలనుబట్టి మారుచుండును.

బిడ్డల లివర్, స్ప్లీన్ జబ్బులకు
జమ్మి వారి 'లివర్ క్యూర్'
మా డాక్టరు దిగువస్థలములలో పర్యటనమొనర్చును. బిడ్డల లివర్, స్ప్లీన్ జబ్బులు గురించిన అన్నివిషయములలోను వారితో సంప్రదింపవచ్చును.
సంప్రదింపు వేళలు: ఉ॥ 8 నుండి 11 గంటలు; సా॥ 3 నుండి 5-30 గంటల వరకు.

స్థలము	తేది	మకాము
తెనాలి	9-1-47	మెసర్స్ జి. హనుమంతరావు, కెమిస్టు, జనరల్ మర్చంటు.
గుంటూరు	10-1-47	మెసర్స్, మెడికల్ అండ్ ఆప్టికల్ యెంపోరియం, అగ్రహారం.
మచిలీపట్టణం	16-1-47	మెసర్స్, ఆనందఫార్మసీ.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,
హెడ్ ఆఫీసు: మైలాపూరు — మదరాసు.
బ్రాంచి ఆఫీసులు:
గాంధినగర్, బెజవాడ, రాజాబజార్, విజయనగరం.

2-వ వారము
సెలెక్టు, మద్రాసు.
ఆదివారంవరకు రోజూ 3 ఆటలు
ఇతరరోజుల్లో 2 ఆటలు.



హాస్నా బాను,
యశ్వంత దవె,
సయాని,
చంద్రిక
ఫాల్గున

దిల్ జిత్ పిక్చర్సు వారి
రాయల్ - మెయిల్
ఉద్రేకఘట్టములు, హాస్యము, సంగీతములతో కూడుకొనిన చిత్రము.
10-1-47 నుండి విశాఖపట్టణం సెలెక్టులో గూడ మొదలకాబడును.

మాండలిక హక్కులకు:
రతీలాల్ బ్రదర్సు,
గాంధినగర్, బెంగుళూరు సిటీ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7. Thambu Chetty St., G. T., Madras